18వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,4 జనవరి 2025


## జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు ఎంపికైన జాహ్నవి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అంతరిక్ష ఆధారిత సౌర విద్యుత్తు అనే ప్రాజెక్టు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం స్థాయిలో ప్రథమ బహుమతి పొందిందని గంగలకుర్రు అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిహెచ్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో హెచ్ఎం మాట్లాడుతూ గురువారం మండలస్థాయిలో పుల్లేటికుర్రు హైస్కూల్‌లో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని చొల్లంగి జాహ్నవి శివ దుర్గ ఇండివిడ్యువల్‌గా అంతరిక్ష ఆధారిత సౌర విద్యుత్తు అనే ప్రాజెక్టును తయారు చేసి ప్రదర్శించడం జరిగిందన్నారు. అంతరిక్ష ఆధారిత సౌర విద్యుత్తు (ఎస్‌బిఎస్‌పి) అనేది అంతరిక్షంలో సౌర ఫలకాలను ఉంచి, సూర్యుని నుండి విద్యుత్తును ఉత్పత్తి చేసి, దానిని భూమికి పంపించే విధానమే ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశంగా విద్యార్థిని జాహ్నవి శివదుర్గ రూపకల్పన చేయడం జరిగిందన్నారు. తమ పాఠశాల విద్యార్థిని శనివారం నాడు పి.గన్నవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల హెచ్ఎం రాజశేఖర్ తెలిపారు. అనంతరం ప్రశంసాపత్రం, మెమోంటోలను విద్యార్థి జాహ్నవి శివదుర్గకు హెచ్ఎం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన చొల్లంగి జాహ్నవి శివదుర్గను గ్రామ సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, ఎంపిటిసి విత్తనాల భవాని శేఖర్, ఉప సర్పంచ్ బంధన రాంబాబు, గ్రామ పెద్దలు ఎంఎం శెట్టి, కట్టా సుబ్రహ్మణ్యం, ఎంఈఓ-1 కాండ్రేగుల వెంకటేశ్వరరావు, ఎంఈఓ-2 మోకా ప్రకాష్, ఉపాధ్యాయులు అభినందించారు.

### జీవనోపాధి కోల్పోయినవారికి

# ఓఎన్జీసీ ద్వారా నష్టపరిహారం

- ఒక్కొక్కరికి 63,250 రూపాయల చొప్పున మొత్తం 148 కోట్ల 37 లక్షల 18,500 రూపాయలు చెల్లింపు
- మత్స్యశాఖ మంత్రి మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు




**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** మత్స్యవృత్తి చేస్తూ జీవనోపాధి కోల్పోయిన వారికి ఓఎన్జిసి ద్వారా నష్టపోయిన రైతులకు శుక్రవారం 23,450 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 63,250 రూపాయల చొప్పున మొత్తం148 కోట్ల 37లక్షల 18,500 రూపాయల నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పసు సమర్థత,మత్స్యశాఖ మంత్రి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాఇన్చార్జి మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు.శుక్రవారం తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,కాకినాడ జిల్లాలోని మత్స్యకారులు ఓఎన్జిసి పైప్ లైన్ వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం ఓఎన్జిసి సంస్థ నుండి చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు.





మత్స్యకారులను అన్ని విధాల ఆదుకునేందుకు ఈప్రభుత్వం ముందుంటుందని ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో సుమారు 950 కిలోమీటర్ల కోస్టల్ ప్రాంతం ఉందని ఆ ప్రాంతంలో అనువైనచోట్ల ఆర్బర్లు, జెట్టీలు, ల్యాండింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే సహాయాన్ని పదివేల రూపాయల నుండి 20 వేల రూపాయలకు పెంచడం జరిగిందని అది ఏప్రిల్ ఒకటో తారీఖున అర్హుల ఖాతాల్లోకి 20 వేల రూపాయలు చొప్పిన జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించిందని 12న్నరలక్షల కోట్లు అప్పుచేసి రెండున్నర లక్షల కోట్లు డిబిటి ద్వారా ప్రజలకు వేయడం జరిగిందని మిగిలిన 10లక్షల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ఎక్కడ అభివృద్ధి జరగలేదని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 3,000 రూపాయల ఉన్న వృద్ధాప్య పెన్షన్ 4,000 రూపాయలకు పెంచడంజరిగిందని, కొంతమంది అర్హులైన పెన్షన్‌దారులకు రావడంలేదని అంటున్నారని వారందరికీ మూడు నెలల్లో పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసి తీరుతామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలలో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని, సంపూర్ణ మద్యనిషేధం అమలు చేస్తామని అమలు చేయలేదని ఆయన తెలిపారు.

పాఠశాలలు తెరిచే నాటికి ప్రతి పిల్లవాడికి తల్లికి వందనం కింద పదిహేను వేల రూపాయలు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి కింద 2,200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే ఈ ప్రభుత్వానికి తల్లికి వందనం క్రింద 8,500 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో 2014-19లో మత్స్యకారులను అన్ని విధాల ఆదుకునేందుకు వలలు, బోట్లు, ఇంజన్లు, 70 శాతం సబ్సిడీపై అందించడం జరిగిందని ఆయన అన్నారు. మరల కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక పరిశ్రమలు ముందుకు వస్తున్నాయని ఆయన తెలిపారు. వచ్చే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 8వ తేదీన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంకు వస్తున్నారని ఆరోజు అనేక పరిశ్రమలకు శంకుస్థాపన చేయడంతో పాటు రైల్వే జోనుకు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరుగుతాదని ఆయన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో రైల్వే జోన్‌కు స్థలం కూడా కేటాయించలేని పరిస్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్రం 2047 నాటికి సంపూర్ణ అభివృద్ధి చెందేందుకు స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ను రూపొందించి దాని ప్రకారం అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఎక్సైజ్,గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అత్యధిక స్థానాలు గెలిపించినందుకు ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించి 20,878 మందికి 63,250 రూపాయల చొప్పున 132, కోట్ల 5 లక్షల 33 వేల 500 రూపాయలు, అదేవిధంగా పి.గన్నవరం, కొత్తపేట, మండపేట, రామచంద్రపురం 69,మందికి సుమారుగా 16 కోట్ల రూపాయలు, మొత్తం 23,458 మందికి 148 కోట్ల 38 లక్షల రూపాయలు మత్స్యకారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గతంలో మత్స్యకారులకు 70 శాతం సబ్సిడీతో బోట్లు, వలలు,ఇంజన్లు,మోటార్ సైకిల్‌లు తదితర వాటిని అందించడం జరిగిందని, ఇప్పుడు వాటిని మరల అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్,ముమ్మడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) మాట్లాడుతూ ఎన్నికల ముందు గత ప్రభుత్వం ఓఎన్జిసి నుండి నష్టపరహారం రాదని దుష్ప్రచారం చేసిందని ఆయన అన్నారు.

ఐదు నెలల 15రోజుల కాలానికి 148 కోట్ల 37లక్షల 18,500 ఈరోజు ఐదు నియోజకవర్గాల ప్రజల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 1000 కిలోమీటర్ల వరకు కోస్టల్ ప్రాంతం ఉందని, దీన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందని ఆయన తెలిపారు. పాండిచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ 2006 సంవత్సరంలో జిఎస్‌పిఎల్ ఎదురుగా మత్స్యకారులు పోరాటం చేశారని ఆయన తెలిపారు. ఆపోరాట ఫలితంగా నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆనాటి పోరాటంలో వివిధ సంఘాల నాయకులు పార్టీల నాయకులు కలిసి జీఎస్ పిఎల్‌వారితో







దపతపాలుగా చర్చించి నష్టపరిహారం వచ్చే విధంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. 2022 జనవరిలో దానిని మరల నష్ట పరిహారం పెంపునకు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని దాన్ని ప్రకారం నష్టపరిహారం మత్స్యకారులకు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నవంబర్ 22వ తేదీన రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కలిసి మత్స్యకారులు అందరకూ నష్టపరహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, మత్స్యకారులలోని ఉన్న 14 ఉప కులాల వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలని కోరామని ఆయన తెలిపారు.

తీర ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పేవారు ఆయా పరిశ్రమంలో తీరప్రాంత గ్రామ ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్,పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, అమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, కాకినాడ జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, శాసన మండలి మాజీ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాజీఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, మత్స్య శాఖ కమిషనర్ టి.డోలా శంకర్,కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ లోవరాజును పరామర్శించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్







**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో గాయపడి, కాకినాడ మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిర్లంపూడి కానిస్టేబుల్ ఆర్.లోవరాజును కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరామర్శించారు. ప్రాణాలకు తెగించి విధి నిర్వహణ చేసిన కానిస్టేబుల్ లోవరాజును అభినందించారు.కానిస్టేబుల్‌పై దుర్మార్గంగా కారు నడిపి హత్యాయత్నం చేయబోయిన ముద్దాయి పైన అతనితోపాటు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న మరో ముగ్గురుని నిన్న అరెస్టు చేయటం జరిగింది. ముద్దాయిలు 4ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు. ది.31.12. 2024వ తేది అర్థరాత్రి జగ్గంపేట సిఐ., కిర్లంపూడి ఎస్సైలు తమ సిబ్బందితో కిర్లంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్16 పై కృష్ణవరం గ్రామంలోని టోల్ ప్లాజా వద్ద గంజాయి స్మగ్లర్లు గంజాయి రవాణా చేస్తున్నారనే సమాచారంపై వాహనములు తనిఖీ చేయుచుండగా, కారు నడుపుతున్న వ్యక్తి కారును ఆపినట్లుగా ఆపి,వేగముగా కానిస్టేబుల్ లోవరాజును గుద్దుకొని వెళ్లిపోవడం జరిగినది.ఈ సంఘటనలో లోవరాజుకు తలపైన, నడుముపైన గాయములు అయినవి. అతనిని వెంటనే జగ్గంపేట ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి, తదుపరి చికిత్స నిమిత్తం కాకినాడలోని మెడికవర్ ఆసుపత్రి నందు చేర్చడం జరిగినది. మెడికవర్ హాస్పిటల్లో లోవరాజు కుడిచెవికి తగిలిన గాయానికి ప్లాస్టిక్ సర్జరీ చేయించడం జరిగింది. వెన్నుముకకు సంబంధించిన వైద్యము జరుగుచున్నది. శుక్రవారం కాకినాడ జిల్లా ఎస్పీగాయపడిన లోవరాజును పరామర్శించడం జరిగినది. లోవరాజు భార్య, కుటుంబ సభ్యులకు ఎస్పీ ధైర్యం చెప్పి అతని వైద్యానికి అయ్యే ఖర్చు అంతా పోలీస్ శాఖ భరిస్తుందని ధైర్యంగా ఉండాలని తెలిపారు. లోవరాజు ధైర్యంతో ప్రాణాలకు తెగించి చేసిన విధి నిర్వహణ సాహసోపేతమైనదని, పోలీస్‌శాఖ ప్రభుత్వం అతనికి బాసటగా ఉంటుందని, అత్యుత్తమ వైద్యం అందిస్తుందని, పోలీస్ శాఖ ద్వారా అతని కుటుంబాన్ని ఆదుకుంటామని తెలియజేశారు.

ధైర్య సాహసాలతో ప్రాణాలను కూడా లెక్కచేయకుండా కానిస్టేబుల్ లోవరాజుకు వైద్య చికిత్స చేయుచున్న న్యూరోసర్జన్ డాక్టర్ చందు, క్రిటికల్ కేర్ డాక్టర్ జగదీష్ మరియు మెడీకవర్ ఆసుపత్రి సీఈవో ఎం.సుధాకర్ రావులను జిల్లా ఎస్పీ కలిసి లోవరాజు ఆరోగ్యంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనపై కారు నడిపిన వ్యక్తి పైన గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న మరో ముగ్గురు వ్యక్తుల పైన హత్యయత్నం, గంజాయి స్మగ్లింగ్ కేసులు నమోదు చేసి 2వ తేదీన మధ్యాహ్నం అరెస్ట్ చేసి, ముద్దాయిలను శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టారు.

## దాతలు సేవలు ప్రశంసనీయం

- ఎమ్మెల్యే బండారు





**ఆత్రేయపురం,మేజర్ న్యూస్ :** ఆత్రేయపురంలో పుట్టి పెరిగి సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న మండపాక సింహాచలం కుమారులు సత్య ప్రభాకర్ వరప్రసాద్ లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆయన శుక్రవారం దాతలు 2.50 లక్షలతో నిర్మించిన ఐ లవ్ యు ఆత్రేయపురం సేఫ్నన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతులను అభినందిస్తూ మాట్లాడారు. దాతల కుటుంబ సభ్యులు గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.చిత్రలేఖనం ఉపాధ్యాయులుగా పనిచేసిన సింహాచలం మాస్టారు అందరికీ సుపరిచితులే అన్నారు. ఆయన గీసిన చిత్రాలు అందరిని హత్తుకునేలా ఉండేవన్నారు. గ్రామానికి మరిన్ని సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరటూరి నరసింహారావు, మాజీ ఎంపీపీ పిఎస్ రాజు, తాసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట్రామన్ రిటైర్డ్ డి.ఎస్.పి బాబ్జి, ఎస్ ఐ ఎస్.రాము, గాదిరాజు ప్రసాద్ రాజు తదితరులు ఉన్నారు.

## సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోపి పోటీలను విజయవంతం చేయాలి

- అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోపీ పడవ,ఈత తదితర పోటీలకు త్వరిగతిన సర్వం సిద్ధం చేయాలని అధికారులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశించారు. లాకుల వద్ద పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు నాయుకులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ముందుగా నిర్వహించనున్న ట్రోపీ పోటీల సమయం దగ్గర పడుతుండటంతో అధికారులు పనులు పూర్తి చేయాలని సూచించారు. పోటీలలో పాల్గొనే వారికి వసతుల ఏర్పాటు, అలాగే సందర్శనకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేసి ఈ గోదావరి ట్రోపీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఆత్రేయపురం వంతెన వద్ద పోటీలు నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకట్రాజు, కరుటూరి నరసింహారావు, ముళ్లపూడి భాస్కరరావు, చవల జగన్నాధం, సర్పంచులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల బిజెపి అధ్యక్షులుగా యు.వెంకటేశ్వరరావు



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** ఆత్రేయపురం మండల బిజెపి అధ్యక్షులుగా ర్యాలీ గ్రామానికి చెందిన మండల ప్రధాన కార్యదర్శి, యు.వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ర్యాలీ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు అధ్యక్షతన నిర్వహించిన బిజెపి పార్టీ సంస్థాగత ఎన్నికలకు బిజెపి సీనియర్ నాయకులు ఇల్ల సత్యనారాయణ ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా, కొత్తపేట నియోజకవర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు ఎన్నికల అధికారిగా, గూడవల్లి రాంబాబు సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. యువతకు అవకాశాలు ఇవ్వాలనే పార్టీ జాతీయ నాయకత్వం సూచిండంతో ఈయనను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శిస్టా సూర్య కుటుంబరావు, బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి, నాయకులు పిటకా సత్యనారాయణ, పి.రాజీవ్ గాంధీ, వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్:** రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయిని దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వసుద ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ శివకుమారి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మహిళలు ఈరోజుల్లో అనేక రంగాల్లో రాణిస్తున్నారు అంటే సావిత్రిబాయి పూలే లాంటి మహనీయుల యొక్క కృషి ఫలితమే అని విద్యార్థులందరూ ఆమె యొక్క జీవిత చరిత్రను చదవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు అంజలి ఘటించారు.

## భూవివాదాల్లో పలువురికి గాయాలు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** భూ వివాదాల నేపథ్యంలో చిన్నాన్నపై అన్న కొడుకు దాడి చేసిన సంఘటన కొవ్వూరు మండలం నందమూరు గ్రామంలో చోటుచేసుకుంది. కొవ్వూరు గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.విజయబాబు తెలిపిన వివరాల ప్రకారం కొవ్వూరు మండలం నందమూరు గ్రామానికి చెందిన గన్నమనే లక్ష్మణరావు పొలంలో పనులు నిర్వహిస్తుండగా అన్న కుమారుడు సతీష్ అక్కడికి చేరుకొని ఘర్షణ పడినట్లు ఆ ఘర్షణలో లక్ష్మణరావు పై గొడవలతో దాడి చేయడం జరిగిందని బాధితుడి భార్య కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిందితుడైన గన్నమని సతీష్‌ను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు.

## కానూరు హైస్కూలులో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జనవరి మూడో తేదీ శుక్రవారం భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలె జన్మదినం పురస్కరించుకొనిపాఠశాలలో పనిచేయుచున్నఉపాధ్యాయునిలకు స్కూలు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయసిబ్బంది శుభాకంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమములో కానూరు గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణ చంద్ హాజరై సావిత్రి భాయి పూలె అభ్యున్నతి గురించి తెలియజేసి ఉపాధ్యాయునిలకు శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు తోటి ఉపాధ్యాయునిలకు ఆతిధ్యము ఏర్పాటు చేసి వారిని సత్కరించారు.

# మంత్రి సుభాష్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- మేడిశెట్టి ఇజ్రాయేల్ ను పార్టీ నుంచి బహిష్కరించాలి
- తక్షణం మంత్రి సుభాష్‌కి క్షమాపణలు చెప్పాలి
- పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలి
- మేడిశెట్టి ఇజ్రాయిల్ పై కూటమి నాయకుల తీవ్ర ఆగ్రహం
- సంయమనం పాటిస్తున్నాం... చేతకాక కాదు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్‌పై మేడిశెట్టి ఇజ్రాయిల్ అనే వ్యక్తి చేస్తున్న అసత్య ప్రచారాలపై రామచంద్రపురంలోని కూటమి నాయకులు ముక్త కంఠంతో ఖండించారు. రామచంద్రపురంలోని ఉమ్మడి పార్టీ కార్యాలయంలో శుక్రవారం కూటమి నాయకులు మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కూటమి పార్టీ నాయకులు పితాని వీరభద్రరావు, టేకిమూడి సత్యనారాయణ, పెంకే సాంబశివరావు, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, కోట తాతబ్బాయిలు తదితరులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యునిగా చెప్పుకుంటూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ వైసీపీకి కోవర్టుగా ఇజ్రాయెల్ పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. మంత్రి సుభాష్‌పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నీతి నిబద్ధతకు మారుపేరని, పార్టీలో ఏనాడూ కనిపించని, పనిచేయని ఇజ్రాయెల్ పార్టీ మనిషిగా ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, సమన్వయం పాటిస్తున్నామని తీవ్రంగా హెచ్చరించారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని నీతి, నిబద్ధతతో ప్రణాళిక బద్ధంగా సుమారు రూ. 300 కోట్లతో అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌పై వ్యక్తిగత కక్షతో అసత్య ప్రచారం చేస్తే తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తక్షణం మంత్రి సుభాష్‌కి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. చౌకబారు మాటలతో, తప్పుడు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. గౌరవ మంత్రి సుభాష్ గారిపై సోషల్ మీడియాలో బురద చెల్లే ప్రయత్నం, ఆయన ప్రతిష్టను తగ్గించే విధంగా దిగజారుడు వ్యాఖ్యలు చేసినందున పోలీసు యంత్రాంగం ఇజ్రాయెల్ పై కేసు నమోదు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. రామచంద్రపురం నియోజవర్గంలో కుల మతాలకు అతీతంగా ఐక్యంగా, సామరస్యంగా ఉంటున్న ప్రజల్లో కులచి చ్చు పెడుతూ, పబ్బం గడుపుకుంటున్నాడని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టతకు భంగం కలిగిస్తూ, రాష్ట్ర మంత్రి సుభాష్‌పై దుష్ప్రచారం చేస్తున్న మేడిశెట్టి ఇజ్రాయేల్ ను తక్షణమే పార్టీ నుంచి బహిష్కరించి, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేస్తూ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌కి ఫిర్యాదు చేస్తామన్నారు. మచ్చలేని నాయకుడిగా నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా తీసుకెళ్తున్న మంత్రి సుభాష్‌పై అక్కసుతో, ఓర్వలేనితనంతో వైసిపి నాయకుల అండతో చెలరేగి మాట్లాడితే సహించేది లేదన్నారు.

నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సంఘ విద్రోహ శక్తిగా, బహిరంగంగా బ్లాక్మెయిల్ చేస్తూ, హింసను ప్రేరేపించే విధంగా ప్రవర్తిస్తే కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు, అభిమానులుగా చూస్తూ ఊరుకోబోమన్నారు. గతంలో కూడా మాజీ ప్రజాప్రతినిధులను కుడా ఇ దేవిధంగా బ్లాక్మెయిల్ చేయడం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేసిందని, ఇది జగమెరిగిన సత్యం అన్నారు. భారీగా ముడుపులు ఆశించి అవి ఇవ్వకపోవడంతోనే నీతిమాలిన బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నాడని అన్నారు. తాళ్ల పొలం గ్రామంలో దళితుడైన పండు రమేష్ పై తీవ్రంగా దాడి చేసి కొట్టి, హత్యాయత్నానికి ప్రయత్నించి, అతని వాహనాన్ని తగలబెట్టిన దుండగులపై పోలీసులు తక్షణం చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శభాష్...శ్యామల

- సముద్రంలో గోలి శ్యామల సాహస యాత్ర
- కాకినాడ సీ పోర్ట్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం





**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఐదు పదుల వయసులో ఆమె సముద్రంలో సాహస యాత్ర కు నడుము బిగించింది. యావత్తు మహిళా లోకం ఆమె యాత్రకు జై కొట్టారు. ఆమె కాకినాడ జిల్లా పెద్దాపురం కు చెందిన గోలి శ్యామల.సముద్రాలలో ఎన్నో సాహస యాత్రలను చేసి ఓషన్ క్వీన్ గా గుర్తింపు పొందిన గోలి శ్యామల విశాఖ నుండి కాకినాడ వరకు 150 కిలోమీటర్ల మేర సముద్రంలో స్విమ్మింగ్ ఎక్సడేషన్ చేసారు. ఈనెల 29వ తేదీన ప్రారంభమైన సాహస యాత్ర ఆరు రోజుల పాటు సాగింది. ఐదు పదుల వయస్సులో స్విమ్మింగ్ మీద ఉన్న మక్కువతో ఆమె సముద్రంలో స్విమ్మింగ్ చేసి.. మహిళలు అన్ని రంగాల్లో ముందుంటారని తెలియజేసేందుకు ఈ సాహస యాత్రను చేపట్టారు. కాకినాడకు చేరుకున్న శ్యామలకు కాకినాడ సీపోర్టు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. శ్యామలకు స్వాగతం పలికిన వారిలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ నగరపాలకసంస్థ కమీషనర్ భావన, సీ పోర్ట్సు సి.ఇ.ఓ. మెర్ల మురళీధర్, కాకినాడ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీలు పెద్దిరెడ్డి సతీష్, ఇరుసుమల్ల రాజు, ముఖ్య సలహాదారుడు మంగా వెంకట శివరామకృష్ణలు ఉన్నారు.

## విద్య-వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తా చాటిన 'శ్రీ వివేకానంద'





**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** స్థానిక రత్నంపేట పాఠశాలలో గురువారం నిర్వహించిన మండల స్థాయి విద్య-వైజ్ఞానిక ప్రదర్శనలో శ్రీ వివేకానంద పాఠశాల, రామచంద్రపురంనకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ ప్రదర్శనలో మూడు విభాగాలలో పోటీ నిర్వహించగా ప్రతి విభాగంలో పాఠశాల విజయం సాధించింది. వ్యక్తిగత విద్యార్థి విభాగంలో ఉపాధ్యాయుడు రాజీవ్ ఆధ్వర్యంలో విద్యార్థి పి.సత్య సంజయ్ భరత్, తొమ్మిదవ తరగతి మండల స్థాయిలో మొదటి స్థానం గెలుచుకుని, జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికైనారు. ఉపాధ్యాయ విభాగంలో ఎం.జయ ప్రియ, మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయిలో ఎంపికై శనివారం పి.గన్నవరం కోనసీమ జిల్లాలో ప్రదర్శించబోతున్నారు. మొత్తం ఐదు స్థానాలలో రెండు ప్రథమ స్థానాలను గెలుచుకోవడం ద్వారా శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తమ ప్రతిభను మళ్లీ నిరూపించుకున్నారు. జిల్లాస్థాయి ప్రదర్శనలో విజయవిహారం సాగించాలన్న ఆశతో పాఠశాల యాజమాన్యం చైర్మన్ సి.హెచ్.వెంకటేశ్వరరావు, డైరెక్టర్ బి.ఎ.ఎస్.సరోజినీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.హెచ్. శైలూష, అడ్మిన్ వెంకట్ నవీన్ తేజ విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులుకు మరియు తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

## నేడు రావులపాలెం జూనియర్ కాలేజీలో మధ్యాహన భోజన పథకం ప్రారంభం

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జూనియర్ కాలేజీ విద్యార్థులకు డొక్కసీతమ్మ మధ్యాహన భోజన పథకాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావుచే ప్రారంభిస్తామని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పెరవలి మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు పూర్తి

- మొత్తం అర్జీలు 150, పరిష్కారం అయినవి 50
- 30 రోజుల్లోపు అర్జీలు పరిష్కారం
- క్యాస్ట్, ఎఫ్ఎంసిలకు 7 రోజుల్లో పరిష్కారం
- పెరవలి తహసీల్దార్ అచ్యుతకుమారి



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలంలో జనవరి 3 వ తేదీ శుక్రవారంతో రెవెన్యూ సదస్సులు పూర్తయ్యాయని పెరవలి తాసిల్దార్ డి అచ్చుతకుమారి అన్నారు. జనవరి 3వ తేదీ శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జరిగిన రెవెన్యూ సదస్సులలో మొత్తం 150 అర్జీలు వచ్చాయని వాటిలో 50 అర్జీలను పరిష్కారం చేసామన్నారు. మిగిలిన అర్జీలలో క్యాస్ట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లకు ఏడు రోజుల్లో పరిష్కరించాలని నిబంధన ఉందని దాన్ని అమలు చేస్తామని, మిగిలిన అర్జీలు 30 రోజుల్లోపు పరిష్కారం చేస్తామని ఆమె అన్నారు. పెరవలి మండల వ్యాప్తంగా ఎస్సీ కులగణన పూర్తయిందని ప్రతి గ్రామపంచాయతీ వద్ద ఎస్సీ కులగణన లిస్టులు పెట్టామని ప్రతి ఒక్కరూ ఆ లిస్టును పరిశీలించుకోవచ్చు అన్నారు. ఆ లిస్టులో సబ్ కాస్ట్ లు ఏమైనా తేడాలు ఉంటే జనవరి 7వ తేదీ లోపు అధికారులను సంప్రదించాలని ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆ అభ్యంతరాలను సచివాలయాల ద్వారా నమోదు చేసి సరి చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సన్నిబాబు, ఆర్ఐ పులిదిండి పావని, వీఆర్వోలు, వీఆర్ఏలు, విలేజ్ సర్వేయర్స్, పంచాయతీ సిబ్బంది, సర్పంచ్ కేతాత్రిమూర్తులు, ముక్కామల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ వేంద్ర వెంకట రామమూర్తి, నీటి సంఘం అధ్యక్షులు నల్ల సురేంద్ర, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

- అణగారిన మహిళలలో అక్షర జ్యోతులను వెలిగించిన అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే -డాక్టర్ అడ్డాల



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, ఐడిఎ సంయుక్త ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో భారత తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యనిపుణులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ నాయుడు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే సతీమణి సావిత్రిబాయి పూలే అణగారిన మహిళలలో జ్ఞాన కాంతులు వెలిగించిన దేశ తొలి మహిళా అధ్యాపకురాలు అని అన్నారు. మహిళా అధ్యాపకులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ నాయుడు మాట్లాడుతూ స్త్రీ విద్య ద్వారానే సాధికారత సాధ్యమవుతుందని చాటి చెప్పిన అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనంతరం కళాశాల డేటా సైన్స్ విభాగాధిపతి శ్రీమతి జి వి విజయలక్ష్మిని దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు, అధ్యాపకులు సుబ్రహ్మణ్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 'పోలవరం' నిర్వాసితుల ఖాతాల్లో సొమ్ము జమ

- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** 'పోలవరం' నిర్వాసితుల సమస్య పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ అన్నారు. రంపచోడవరం ఆర్పి రెసిడెన్సీలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. నియోజక వర్గంలోని అన్ని సమస్యలపై పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో అసెంబ్లీ సమావేశాల్లో పోలవరం నిర్వాసిత సమస్యలపై వివరించడం జరిగిందని, దీనికి అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వాసితుల సమస్యలపై సానుకూలంగా స్పందించి సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయడానికి చర్యలు తీసుకున్నారని చెప్పారు. దీనిలో భాగంగా దేవీపట్నం మండలంలో 567 కుటుంబాలకు రూ.3745.86 లక్షలు నిధులు మంజూరు చేసి వారి బ్యాంకు ఖాతాలకు జిమ్ చేయడం జరిగిందని తెలియజేశారు. దీంతో నిర్వాసితులు ఆనందంగా ప్రభుత్వం పట్ల కృతజ్ఞతతో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**వాస్తవాలతో వార్తలు వ్రాయాలి :** గిరిజన ప్రాంతంలో పనిచేసే పాత్రికేయులు పూర్తి వివరాలు, వాస్తవాలు తెలుసుకుని వార్తలు వ్రాయాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ సూచించారు. రంపచోడవరం ఏజెన్సీ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ దంపతులు పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం ముందుగా రంపచోడవరం డివిజన్ ఏడు మండలాల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యురాలు మిరియాల శిరీష విజయభాస్కర్ మాట్లాడుతూ మీడియా మిత్రులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు నూతన సంవత్సర క్యాలెండర్ లను, స్వీట్లను సమావేశానికి వచ్చిన మీడియా మిత్రులకు వారి స్వహస్తాలతో అందించడం జరిగింది. అదేవిధంగా మీడియా మిత్రులందరూ ఎమ్మెల్యేగా శిరీష దేవి గెలుపుకు, కూటమి ప్రభుత్వం గెలుపుకు వారు చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. మరి ముఖ్యంగా మీడియా మిత్రులందరూ మన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయి అందరం ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలని మీడియా మిత్రులను ఉద్దేశించి ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం డివిజన్ పరిధిలో ఏడు మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## దారి దోపిడీ కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

- గంటల వ్యవధిలోనే దారి దోపిడీ కేసు చేదించిన పిఠాపురం పోలీసులు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** దారి దోపిడీ కేసులో ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 02 జనవరి 2025 వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో ఉప్పాడ రైల్వే గేట్ దగ్గర పూర్ణా అన్నపూర్ణ థియేటర్ రోడ్డు సందులో... పిఠాపురం మండలం లక్ష్మీ నరసాపురం గ్రామానికి చెందిన బొలిశెట్టి వెంకటరమణ అను అతన్ని ఇద్దరు వ్యక్తులు డ్యూక్ మోటార్ సైకిల్ పై వచ్చి కత్తితో పొడిచి చంపుతామని బెదిరించి అతని వద్ద నుండి ఒక గోల్డ్ చైన్ మరియు రూ. 500/- రూపాంయలు బలవంతంగా వసూలు చేసుకుని అక్కడ నుండి డ్యూక్ బండి పై పరారైనట్లు ఫిర్యాది పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు పై పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 02/2025 యు/ సెక్షన్ 308(5), 351(3) ఆర్/ డబ్ల్యూ 3(5) బి.ఎన్.ఎస గా కేసు నమోదు చేయడమైనదన్నారు. కాకినాడ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు మేరకు పిఠాపురం పట్టణ ఎస్సై వి. మణికుమార్ మరియు సర్కిల్ క్రైమ్ పార్టీ సిబ్బందితో రెండు టీములుగా ఏర్పడి ముద్దాయిల కోసం గాలించి మూడో తేదీ అనగా శుక్రవారం మధ్యాహ్నం సదరు కేసులో ఇద్దరు ముద్దాయిలు అయిన... పిఠాపురం స్థానిక రథాల పేటకు చెందిన పూడి గంగాధర్ (20) తండ్రి సురేష్ మరియు పిఠాపురం మండలం మంగితుర్తి గ్రామానికి చెందిన దెక్కల ఆనంద్ (24) తండ్రి జగ్గారావు అను వారలను స్థానిక గొర్స రోడ్, ఓల్డ్ షుగర్ ఫ్యాక్టరీ వాల్ దగ్గర అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సదరు గోల్డ్ చైన్ ను రికవరీ చేసి మరియు వారు నేరంలో ఉపయోగించిన కత్తిన, డ్యూక్ బైక్ కూడా సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. వారి ఇరువురును రిమాండ్ నిమిత్తము పిఠాపురం జేఎఫ్ సిఎం కోర్టు నందు హాజరు పరుస్తున్నామన్నారు.

# ఖండవల్లి గ్రామ రీసర్వే ప్రారంభం

- 11 టీములతో యాక్షన్ ప్లాన్ - ప్రతి టీముకు టార్గెట్ 250 ఎకరాలు
- గ్రామస్తులు తమ వద్దనున్న ఎవిడెన్స్‌లతో రావాలి
- రీ సర్వేల్లో గ్రామాల సరిహద్దులను గుర్తిస్తాం
- పెరవలి తహసిల్దార్ డి.అచ్యుతకుమారి



**పెరవలి, మేజర్ న్యూస్ :** రీ సర్వేలో గ్రామాల సరిహద్దులను గుర్తిస్తామని పెరవల్లి తాసిల్దార్ డి అచ్యుతకుమారి అన్నారు. పెరవలి మండలానికి సంబంధించి 14 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని ఎనిమిది గ్రామాల్లో భూముల రీసర్వే కంప్లీట్ అయిందని ఇక మిగిలిన గ్రామాలలో త్వరలో రీ సర్వే మొదలుపెడతామని ఆమె అన్నారు. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో జనవరి 3వ తేదీ శుక్రవారం రీ సర్వే ప్రారంభించిన సందర్భంగా మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ ఖండవల్లి గ్రామం బౌగోళికంగా చాలా పెద్దదని ఈ గ్రామానికి సంబంధించి 3300 ఎకరాలు ఆయకట్టు ఉందని 11 టీముల ద్వారా ఖండవల్లి రి సర్వే ను పూర్తిచేయలని యాక్షన్ ప్లాన్ పెట్టుకున్నామని ప్రతి ఒక్క టీంలో విలేజ్ సర్వేయర్లు ఇద్దరు, వీఆర్వో ఒకరు, వీఆర్ఏ ఒకరు, చొప్పున నలుగురు మెంబర్స్ ఉంటారని వీరు ఒక్కొక్క టీము 250 ఎకరాలు చొప్పున రీ సర్వే చేయాలని నిర్ణయించాము అన్నారు. ఖండవల్లి గ్రామంలో చాలామంది వద్ద తమ తమ పొలాలకు, ఇల్లులకు సంబంధించిన డాక్యుమెంట్స్ లేవని 1986 సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదల్లో డాక్యుమెంట్లు కొట్టుకునిపోయినవని గ్రామస్తులు ఫిర్యాదులు చేసి ఉన్నారన్నారు. ఇటీవల గ్రామానికి వచ్చిన జెసికి ఈ విషయం తెలియజేసి కొత్త డాక్యుమెంట్లు ఇప్పించమని గ్రామస్తులు కోరారు అని ఆమె అన్నారు. గ్రామస్తులు తమ వద్దునున్న ఎవిడెన్స్‌లతో అందుబాటులో ఉన్న కమ్యూనికేషన్ టీంను కలిసి సంప్రదించాలన్నారు. తద్వారా సంబంధిత టీం సభ్యులు వారి వద్దకు వచ్చి పూర్తి వివరాలు సేకరిస్తారు అన్నారు. ఖండవల్లి గ్రామ రీ సర్వే లో ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములను గుర్తిస్తామని అన్నారు. ఈ సర్వే ద్వారా గ్రామ సరిహద్దు, బ్లాక్ బౌండరీ, గవర్నమెంట్ ల్యాండ్స్ గుర్తిస్తామని ఆమె అన్నారు. వచ్చిన సమాచారాన్ని గ్రామసభల ద్వారా ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆమె అన్నారు. అదేవిధంగా భూమి హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరి మొబైల్ నెంబర్స్, అకౌంట్ నెంబర్లు తో వాట్సాప్ గ్రూపు క్రియేట్ చేస్తామని ఆమె అన్నారు.

## ఘనంగా సావిత్రీబాయి పూలే 194 జయంతి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** భారతీయ సంఘ సంస్కర్త, దేశ తొలి ఉపాధ్యాయిని, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే భార్య, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి సావిత్రీ బాయి పూలే అని నియోజకవర్గం ఎం.బి.సి. సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. సావిత్రీబాయి పూలే 194 జయంతి సందర్భంగా ద్రాక్షారామ మసీదు సెంటర్ లో పూలే దంపతులు విగ్రహాలుకు ప్రజా సంఘాలు నాయకులు కొల్లపు కామేశ్వరరావు, వెంటపల్లి బీమ శంకరం, బి.సిద్దూ, నూకల బలరాం, బైలపూడి రామకృష్ణ, వేమవరపు రాంబాబు, పి.బీమశంకరం తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్త పూలేతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కులవ్యవస్థకు వ్యతిరేకంగా, శూద్రులు, మహిళలల హక్కులు, నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారని తెలిపారు. ఆమె జయంతి రోజున టీచర్స్‌డే గా జరపాలని, భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. పూలే దంపతులు ఫోటోలు ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జి.సూరి బాబు, బి.స్వామి, ఎస్.శివయ్య, ఎం.శ్రీనివాస్, ఎస్.గంగాధర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లాడి ట్రస్టుకు అభినందనలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల్లో ఆత్మవిశ్వాసం నెలకొల్పేందుకు మార్షల్ ఆర్ట్స్ ఉచిత శిక్షణ అందిస్తున్న సందర్భంగా పలువురు మహిళలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మల్లాడి రామారావు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ ను పలువురు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మహిళాసంఘాల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. కాకినాడ నగరంలో బాలికలకు ఉచితంగా ఇటువంటి శిక్షణ ఇవ్వడంపట్ల కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఛేంజెస్ ప్రాజెక్టు మేనేజర్ పి.దుర్గాభవానీ, అకౌంటెంట్ ఎన్.శివ, ఏఎన్ఎం పి.సునీత పి.సరోజ, ఎం.నాగదుర్గ, గాయత్రి, కె.గౌరీ, కె.సుశీల, ఎన్.రాము తదితరులున్నారు.

# వాలంటీర్లను ప్రభుత్వ సేవలకు వినియోగించాలి

– పౌరసంక్షేమ సంఘం



కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో 2లక్షల 60వేలమంది వాలంటీర్లు గత ఐదేళ్ల కాలంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచారని, కరోనా విపత్తులో ధైర్యంగా పని చేశారని, వారి సేవలను గుర్తించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 10 వేల రూపాయల వేతనం అందించి ఆదుకోవాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. జిల్లా కలెక్టరేట్ వద్ద 2వేల మంది వాలంటీర్లు సమైఖ్యంగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేస్తున్న శిబిరానికి మద్దతు ఇచ్చి సంఘీభావం ప్రకటించారు. పోరాడితే పోయేదేమీ లేదు భవిష్యత్ జీవితం లభిస్తుందని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు సంఘీభావం ప్రకటించారు. వాలంటీర్ల సేవలను ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

# రైతులు ఉత్పత్తులను నిల్వచేసుకునేందుకు మరిన్ని గిడ్డంగులు

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు**

సామర్లకోట, మేజర్ న్యూస్ :మార్కెట్ కమిటీ స్థలాలో రైతులు ఉత్పత్తులను నిల్వచేసుకునేందుకు మరిన్ని గిడ్డంగులు నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధన, డైరీ డవలెప్ మెంట్, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలియజేశారు.

శుక్రవారం సాయంత్రం సామర్లకోటలో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ద్వారా నిర్మించిన నూతన గిడ్డంగిని మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. 10 కోట్ల 3 లక్షల వ్యయంతో 3.94 ఎకరాల విస్తీర్ణంలో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ గిడ్డంగిని నిర్మించారు. జిల్లాలో ఇప్పటికే గొల్లప్రోలులో 10 వేలు, కిర్లంపూడిలో 15 వేలు, నడకుదురులో 27100 మెట్రిక్ టన్నుల సామర్థంతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గౌడన్లు ఉండగా, వ్యవసాయ, పౌరసరఫరాల అవసరాల మేరకు సామర్లకోటలో ఈ గిడ్డంగి నిర్మించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్ప అధ్యక్షతన నిర్వహించిన సభకు మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిధిగాను, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరావు, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకూ స్వర్ణయుగంలో సాగిన రాష్ట్రం 2019 నండి 2024 వరకూ అన్ని వ్యవస్థలు సర్వనాశనమై అంధకారంలోకి జారి పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం గత జూన్ 12 పాలన చేపట్టి ఏ శాఖ సమీక్ష చేపట్టిన గుదిబండలా అప్పులు తప్ప ఒక్క పైసా అందుబాటులో లేదని, 14 కోట్ల అప్పు వారసత్వంగా మిగిలిందని వాపోయారు. రైతు బాజార్లు, కలెక్టరు ఆఫీసులు, ఆఖరికి రాష్ట్ర సెక్రటేరియట్ కూడా తాకట్టులో ఉందని, ఇసుక, మట్టి, గ్రావెల్ తదితర సహజ వనరులు అన్నీ దోపిడికి గురైయన్నారు. లాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో ప్రజల ఆస్తులే గల్లంతు చేసే ముప్పు ఎదురైందని, ప్రజలు విజ్ఞతతో ఓటువేసి వెంటిలేటర్ పై ఉన్న



రాష్ట్రాన్ని తిరిగి బ్రతికించారని, 22 మంది ఎంపిలను గెలిపించడంతో కేంద్రంలో మన గౌరవం పెరిగి కేంద్రప్ర భుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటోందన్నారు. సమస్యలు ఎన్ని ఉన్నా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమర్థ నాయకత్వం, అంకితభావంతో రాష్ట్రం మరల అభివృద్ధి బాటలో పయనిస్తోందని, 6 మాసాలలోనే మనపై నమ్మకం పెరిగి పరిశ్రమల స్థాపనకు లక్షా 80 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. దివాళా తీసిన ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ, సూపర్ సిక్స్ పేరిట ఇచ్చిన హామీలన్నిటినీ ఒక్కటొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని, దేశంలో అత్యధికంగా 4వేలు, 6 వేలు, 15 వేలు సామాజిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ఒక్కటేనన్నారు. అన్నకేంటీన్ల ద్వారా 5 రూపాయలకే పేదలకు భోజనం అందిస్తున్నామని, పేద మహిళలం దరికీ వంటగ్యాస్ ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా 5వేల కోట్ల నిధులతో గ్రామాల్లోని రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేస్తున్నామని, 1200 కోట్ల నిధులతో రాష్ట్రంలో గుంతలు పడిన రోడ్లన్నిటినీ ఈ సంక్రాంతి పండుగనాటికి చక్కదిద్దే పనులు చురుకుగా జరుగుతున్నాయన్నారు. 6 నెలల్లో ఇంత అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రంలో స్పష్టంగా అందరికీ కనబడుతున్నా, కొంతమంది కూటమి ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని ఈర్ష్య, దుగ్ధలతో దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. పాఠశాలలు తెరిచేలోపే లోపే తల్లికి వందనం కార్యక్రమం క్రింద ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి 15 వేల రూపాయాలు ఇవ్వనున్నామని, ఇందుకు యేటా 8500 కోట్లు ఖర్చు చేయనున్నామని మంత్రి తెలిపారు. ఏప్రియల్ 15 కు ముందే మత్సకారులకు వేట నిషేధ కాల సహాయంగా 20వేలు ఇవ్వనున్నామన్నారు. అలాగే రైతులకు పెట్టుబడి సహాయాన్ని ఖరీఫ్ తో పాటు, రబీలో కూడా అందించనున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వల కోసం 20 లక్షల మెట్రక్ టన్నులు గిడ్డంగి సామార్థ్యం అవసరం ఉండగా, రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు 8 లక్షలు టన్నుల సొంత గొడౌన్లు, 5 లక్షల టన్నులు అద్దెగొడౌన్లు ఉన్నాయన్నారు. రాష్ట్రం ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నచోట్ల, మార్కెట్ కమిటీ స్థలాలలోను మరో 7 లక్షల టన్నుల గిడ్డంగులను నిర్మిస్తామని మంత్రి తెలిపారు.

సభాధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ తన నియోజక వర్గంలో రైతుల కొరకు నూతన గిడ్డంగి నిర్మించడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వ మంచి విధానం వల్లే రైతుల ధాన్యానికి ఈ సీజనులో బహిరంగ మార్కెట్ లో కూడా మంచి ధర లభించిందన్నారు. పెద్దాపురంలో వ్యవసాయ శాఖ కార్యాలయ భవనం మంజూరు చేయాలని కోరగా, మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారందరికీ కూటమి ప్రభుత్వంలో తగిన గుర్తింపు, గౌరవం తప్పకుండా ఉంటుందని తెలిపారు. కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని శరవేగంగా ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వైస్ చైర్మన్, యండి జి.సురేష్ కుమార్, పెద్దాపురం పట్టన మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, పేరాబత్తుల రాజశేఖర్, కటంకశెట్టి ప్రభాకర్, వ్యవసాయ, పశుసంవర్ధన, మార్కెటింగ్, గిడ్డంగుల శాఖల అధికారులు, పలువులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు

## భారతీయ సంఘ సంస్కర్త సావిత్రిబాయి ఫూలే






కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి ఫూలే జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ సావిత్రిబాయి ఫూలే పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కులకోసం పోరాటం చేసిన ఆమెను స్మరించుకోవటం ఆనందమన్నారు. ఆమె 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారు అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ 1831 జనవరి 3వ తేదీన సావిత్రిబాయి ఫూలే జన్మించారని తెలిపారు. ఆమె సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని రచయిత్రి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి ఆమె. ప్రత్యేకంగా ఆమె జయంతిని మన మహిళా కళాశాలలో జరుపుకోవడం ఆనందదాయకం అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్.కార్యనిర్వహణాదికారులు పి.సురేఖ దేవి, ఎమ్.శ్రీనివాస్, కె.నవ్య మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## రావులపాలెం మండల బిజెపి అధ్యక్షులుగా వెంకటకృష్ణారెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం రావులపాలెం మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా రావులపాలెం గ్రామానికి చెందిన కొవ్వూరు వెంకటకృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిజెపి రాష్ట్ర పదాధికారి గుంటూరు జిల్లా ఇంచార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రావులపాలెం మండలం బిజెపి అధ్యక్ష ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి, ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా ఇళ్ల సత్యనారాయణ సమక్షంలో కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డిని అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రతినిధిగా నరసింహ రాజుని ఎన్నుకోవడం జరిగింది. యువతకు అవకాశాలు ఇవ్వాలనే పార్టీ జాతీయ నాయకత్వం సూచిండంతో ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న వెంకట కృష్ణారెడ్డి అని మరోసారి అధ్యక్షునిగా మండల కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మంచిగంటి రామకృష్ణ, గిద్దా వెంకటేశ్వరరావు, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, నందం శ్రీలక్ష్మి, చింత బ్రహ్మారెడ్డి, గోవిందరావు, శేషరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సావిత్రి బాయి పూలె జయంతి



**చింతూరు, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం చరిత్ర అధ్యాపకులు బి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్ విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న మహిళా అధ్యాపకులందరికి సావిత్రి బాయి పూలే మార్గదర్శి అని ఆమె జన్మదినాన్ని రాష్ట్ర మహిళా దినోత్సవం గా జరుపుకోవడం చాల సంతోషకరమైనదనీ తెలిపారు. రాజనీతి శాస్త్ర ఉపాధ్యాయని యస్.అప్పనమ్మ మాట్లాడుతూ భారత దేశంలో సావిత్రి బాయి పూలే మహిళ విద్య కోసం అనేక అవమానాలు పొందిన మహనీయురాలని తెలిపారు. చరిత్ర పుటల్లో సావిత్రిబాయి పూలే స్థిర స్థాయిగా నిలిచిన విజ్ఞాన సరస్వతి అని చరిత్ర అధ్యాపకుడు బి.శ్రీనివాసరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.వెంకటరావు, ఆర్.సిహెచ్.నాగేశ్వ రావు,జి.హారతి, కె.శైలజ,డాక్టర్.వై.పద్మ,కె.శకుంతల, జి.సాయిక మార్, యస్.రమేష్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## మడిచర్లలో రీసర్వే పైలట్ ప్రాజెక్టు ప్రారంభం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం మడిచర్ల గ్రామంలో రీసర్వే పైలట్ ప్రాజెక్టు ను రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ శుక్రవారం ప్రారంభించారు. రంపచోడవరం మండలం మడిచర్ల గ్రామంలో రీసర్వే పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వచ్చిన రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ కు మడిచర్ల గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం రీసర్వే పైలట్ గ్రామంగా మడిచర్ల గ్రామాన్ని గుర్తించిందని తెలిపారు. రీసర్వే కార్యక్రమంలో జరిగిన పొరపాట్లను గుర్తించి ఎటువంటి తప్పులకు తావు లేకుండా అన్ని భూములు సక్రమంగా కొలుస్తారన్నారు. భూ సమస్యలు లేని కొత్త రికార్డులు తయారు చేయడమే ప్రధాన లక్ష్యంగా రీసర్వే పైలట్ ప్రాజెక్టు ప్రారంభించడం జరిగిందని సబ్ కలక్టర్ తెలిపారు. మడిచర్ల గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమలో డిఐఓఎస్ లక్ష్మణరావు, తహసీల్దార్ రామకృష్ణ, మడిచర్ల సర్పంచ్, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలరహిత నగరంగా తీర్చిదిద్దాలి

**– ఈనెల పదో తేదీలోపు మరమ్మతులు పూర్తి చేయాలి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలోని రహదారుల్లో పడిన గుంతలను ఈనెల పదో తేదీలోపు పూడ్చి మరమ్మతులు చేపట్టాలని, నగరాన్ని గుంతల రహిత నగరంగా తీర్చిదిద్దాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎస్ఈ కామేశ్వరరావు, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. నగరంలో జరుగుతున్న గుంతల పూడ్చివేత కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నగరంలో సీసీ, బీటీ రోడ్లలో పడిన గుంతలను జనవరి 10వతేదీలోపు పూడ్చివేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్ఈ కామేశ్వరరావు కాకినాడ నగరంలో జరుగుతున్న మరమ్మతు పనుల వివరాలను కమిషనర్‌కు వివరించారు. కాకినాడ నగరంలో మొత్తం 766 గుర్తించి, వాటిలో ఇప్పటికే 330 గుంతలు పూడ్చి వేశామని కమిషనర్‌కు తెలిపారు. మరమ్మతు పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు.

## సముద్రంలో గల్లంతైన విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలి

**– కాకినాడ ఆదిత్య జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**
**– పిఎస్ఎఫ్ఐ డిమాండ్**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ ఆదిత్య జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి మరియు సముద్రంలో గల్లంతైన విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని పిఎస్ఎఫ్ఐ (ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు.

ఈ తీవ్ర విషాదంపై పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఇంచార్జ్ పి.ప్రసన్న కుమార్‌బాబు మీడియాతో మాట్లాడుతూ కాకినాడలో బుర్ర శీనుబాబు, గుకుర్తి సతీష్ కుమార్ మరియు వడిశేలి నాగసాయి అను ముగ్గురు యువకులు సముద్ర స్థానంలో గల్లంతయ్యారని, వారిలో ఒకరు ఆదిత్య జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి అని, ఆదిత్య జూనియర్ కళాశాల యాజమాన్యం ఔటింగ్ వెళ్ళుటకు తల్లిదండ్రుల అనుమతి లేకుండా సూర్యారావుపేట వద్ద ఉన్న సముద్రముకు వెళ్లడానికి అనుమతించారని, ఆ ఇతర యువకులతోపాటు ఈ విద్యార్థి కూడా సముద్ర తీరంలో గల్లంతయ్యారన్నారు. కళాశాల యాజమాన్యం బాధ్యత నిర్లక్ష్యం వల్ల విద్యార్థి ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ఆ విద్యార్థి తల్లిదండ్రులు ఈ కళాశాలలో చదువుకుంటే మంచి ఉత్తీర్ణులు అవుతారని ఎన్నో ఆశలతో వారిని చదివిస్తూ ఉన్నారు, కానీ ఈ రోజున ఈ ప్రైవేటు వ్యవస్థలో యాజమాన్యాల నిర్లక్ష్యంతో విద్యార్థి ప్రాణాలు కోల్పోయే పరిస్థితిని చూస్తున్నాం, ఈ ఘటనకు కారణమైనటువంటి కాలేజీ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మరియు ఆ కుటుంబ బాధ్యతలు తీసుకొని నష్టపరిహారం కింద కోటి రూపాయలు మరణించిన విద్యార్థి తల్లిదండ్రులకు అందజేయాలని, అదేవిధంగా సముద్ర తీరాల్లో ఉన్నటువంటి బీచ్‌లో కూడా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అన్ని రక్షణ మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (పిఎస్ఎఫ్ఐ) విద్యార్థి సంఘం ద్వారా డిమాండ్ చేస్తా ఉన్నాం అన్నారు. లేనిపక్షంలో ఈ విషాదంపై రాష్ట్రంలో విద్యార్థి యువజన సంఘాలుగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## జెఎన్టీయుకెలో ఘనంగా సావిత్రీబాయి పూలే 194వ జయంతి వేడుకలు





కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ (ఇఓడబ్ల్యు&జి) డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సంస్కర్త, భారత ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయిని క్రాంతి జ్యోతి సావిత్రీబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (ఐఎస్‌టి) వద్ద ఘనంగా నిర్వహించారు. ఇఓడబ్ల్యు&జి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ.యు.వి.రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరు కాగా గౌరవ అతిథులుగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, యుసిఇకె ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావులు విచ్చేసి సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధి కోసం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. మహోన్నత వ్యక్తిత్వం కలిగిన సావిత్రిబాయి పూలే నుంచి ప్రస్తుత ఆధునిక సమాజంలోని మహిళలు ఎన్నో జీవిత పాఠాలు నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మహిళా విద్య కొరకై నిరంతరం కృషి చేసిన జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే దంపతులకు మనం ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. చరిత్రకారులను విస్మరించిన వారు ఎప్పటికీ చరిత్రకారులు కాలేరని చరిత్ర చెబుతోందని, గొప్ప గొప్ప వాళ్లను ఎవరైతే విస్మరిస్తారో వారు ఎప్పటికీ గొప్పవారు కాలేరన్నారు. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా మన జీవితానికి, ఉనికికి, అభివృద్ధికి కారణమైన వారిని విస్మరించకూడదన్నారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా పాఠశాలను నెలకొల్పి స్త్రీ విద్యకై పాటుపడిన సావిత్రిబాయి పూలే మహిళలు అందరికీ మార్గదర్శకురాలిగా నిలిచారన్నారు. ఎన్నో సవాళ్లను, అవాంతరాలను ఎదుర్కొని తాను అనుకున్న లక్ష్యానికి చేరుకున్న సావిత్రిబాయి పూలే నుంచి ఎన్నో ఆదర్శమైన పాఠాలను నేటి తరం మహిళలు నేర్చుకోవాలన్నారు. విద్యార్థులుగా సాంకేతిక ఆవిష్కరణలు ఎన్ని చేసినా అవి సమాజానికి ఉపయోగపడితే వాటికి ఒక అర్థం ఉంటుందన్నారు. సామాజిక అడ్డంకులను దాటుకుని నేటి తరం మహిళలు, విద్యార్థినులు నూతన ఆవిష్కరణలు చేపట్టడంతో పాటు అన్ని రంగాలలోను పురుషులతో సమానంగా తమ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు, ఐఎస్‌టి డైరెక్టర్ ప్రొ.ఏ.ఎం.ప్రసాద్, ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్, ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.బి.టి.కృష్ణ, ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ.ఏ.స్వర్ణకుమారి, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.స్వరూపారాణి, ఎస్సీ ఎస్టీ లైజన్ ఆఫీసర్ ఎం.కుమారస్వామి, విభాగాధిపతులు, మహిళా అధ్యాపకులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి






**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణ్ కుమార్, మహిళా సాధికారికత సెల్ కన్వీనర్ జి సుమలత వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు అధ్యక్షతన భారతదేశ మొదటి మహిళా టీచర్, సంఘసంస్కర్త, సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల విద్య మాజీ జాయింట్ డైరెక్టర్ వి పాపయ్య శాస్త్రి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదట మహిళ విద్య సంస్కరణలకు పునాది వేసిన మొదటి టీచర్ సావిత్రిబాయి పూలే అని, ఆనాటి సాంఘిక దురాచారాలను రూపుమాపి తాను చదువుకొని, మహిళల విద్య కొరకు కొన్ని స్కూళ్లను స్థాపించి వారికి విద్య నేర్పినటువంటి భారతదేశ మొట్టమొదటి మహిళా టీచర్ అని, వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని యువత విద్యలో ముందుకు సాగాలని, సామాజిక సేవలో కొనసాగాలని తెలియజేసినారు.

అలాగే మండలంలోని ఈతకోట, పొడగట్లపల్లి, దేవరపల్లి, వెదిరేశ్వరం, గోపాలపురం, రావులపాలెం ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా సీనియర్ మహిళా ఉపాధ్యాయురాలు పి.ఈశ్వరి బాయ్, ప్రభుత్వ బాలుర హైస్కూల్ కొత్తపేట, బి.పద్మజ సామాజిక సేవా కార్యకర్త రావులపాలెం, జి.సోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రావులపాలెం వారికి ప్రత్యేక సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ యు.రమేష్ బాబు, అధ్యాపకులు హరిబాబు, బిపియన్ రెడ్డి, సిద్ధార్థ, రాజేంద్ర, కే.వెంకట్రావు, కే.సర్వేశ్వరరావు, రజిని, సౌజన్య, దుర్గాదేవి, సుభాషిని, శ్రీనివాస్, యువరాజ్, సుధారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు మిరియాల ఎమ్మెల్యే శిరీష దేవి ఆర్థిక సహాయం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కుసుమనపల్లి గ్రామంలో గురువారం రాత్రి గుండెపోటుతో బత్తుల లక్ష్మీ కాంతమ్మ మరణించారు. వారిది నిరుపేద కుటుంబం. ఈ విషయాన్ని చింతూరు డివిజన్ పాస్టర్స్ చైర్మన్ పాస్టర్ ఉయిక పీటర్ సింగయ్య రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయ భాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి దహన సంస్కారాలకు 5000 రూపాయలు పంపించారు. ఆ ఆర్థిక సహాయాన్ని పాస్టర్ ఉయిక పీటర్ సింగయ్య చేతుల మీదుగా నగదును కూతురు బత్తుల నాగమణికి అందజేశారు. ఈ సందర్భంగా ఉయిక పిటర్ సింగయ్య మాట్లాడుతూ బత్తుల లక్ష్మీకాంతమ్మ కుటుంబం నీరు పేద కుటుంబం అని, ఆమె గురువారం రాత్రి గుండెపోటుతో మరణించడం జరిగింది అని, ఆమె ఆర్థిక పరిస్థితిలను రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి, తెలుగు యువత నాయకులు మట్టం భాస్కర్ కి తెలియజేయడం జరిగింది అని, వారు వెంటనే స్పందించి అంత్యక్రియలకు తక్షణ సహాయం కింద 5 వేల రూపాయలు పంపించడం జరిగింది అని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే శిరీష దేవికి, మట్టం భాస్కర్ కి బత్తుల లక్ష్మీకాంతమ్మ కుటుంబం తరుపున, పాస్టర్స్ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నని కృపా గాస్పెల్ చర్చి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ఉయిక పిటర్ సింగయ్య అన్నారు.

## సిసి కెమెరాలతో ప్రత్యేక నిఘా



**అల్లవరం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దొంగతనాలు నియంత్రణ మరియు నేరాలకు అడ్డుకట్ట వేయటానికి మండల పరిధిలో సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడమైనది. ఇందులో భాగంగా ప్రస్తుతం దేవగుప్తం, డి.రావులపాలెం, బెండమూరలంక లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది, అలాగే గుడ్డివాని చింత, అల్లవరం సెంటర్, కోడూరుపాడు తదితర సెంటర్‌లలో కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎస్సై తెలిపారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## చదువులతల్లి సావిత్రిభాయి పూలే



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** చదువుకుంటున్న ప్రతీ ఆడపిల్లలకు చదవుల తల్లిగా సావిత్రిభాయి పూలే నిలుస్తుందని, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర సహాయ కార్యదర్శి రమణి అన్నారు. శ్రామిక మహిళ (సిఐటియు), ఐద్వా సంయుక్తంగా సావిత్రిభాయి పూలే 193వ జయంతిని నిర్వహించారు.

సిఐటియు నాయకురాలు టి.ఎల్.పద్మ ఈ సందర్భంగా సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, మాట్లాడుతూ, నేడు బాలికలు చదవుకుంటున్నారంటే, అలాగే ఉన్నతస్థాయికి అభివృద్ధి చెందారంటే అది సావిత్రిభాయి పూలే కృషి అని ఆమె తెలిపారు. ఆడ పిల్లలు ఉన్నతంగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, చంటమ్మ, మామిడి సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికుల క్షత్రియుల అభ్యున్నతికై పలు సంక్షేమ పథకాలు

**– మత్యశాఖ మంత్రి అచ్చెన్ననాయుడు**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** రానున్న ఏప్రిల్ ఒకటో తేదీన ఇటీవల క్యాబినెట్లో పెంచి ప్రకటించిన రూ.20 వేల మత్స్యకార భరోసా నిధులు అందించి చేపల వేట నిషేధిత సమయాన్ని ఏప్రిల్ 15 నుండి ప్రకటించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ మత్స్యశాఖలు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి కె.అచ్చెన్ననాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని కోరంగి గ్రామంలో ఓఎన్‌జిసి గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటు పనులు మూలంగా చేపల వేట జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ఓఎన్జిసి ప్రకటించిన నష్టపరిహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియుల గంగపుత్రుల అభ్యున్నతికై పలు సంక్షేమ కార్యక్రమాలను గతంలో మాదిరిగా రాయితీలతో వలలు, నావలు, ఐస్ బాక్సులు, చేపల ఇన్సులేటెడ్ వాహనాలు సరఫరా చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. మత్స్య కార భరోసా గతంలో 10,000 రూపాయలు ఉండేదని ఇప్పు డు ప్రభుత్వం 20 వేలకు పెంచి చేపల వేట నిషేధిత సమయానికి ముందే అందించి చేపల వేట నిషేధిత సమయాన్ని ప్రకటించనున్నదని తెలిపారు. రైతు భరోసా గతంలో కన్నా పెంచి రాష్ట్ర ప్రభుత్వం 10 వేలను కేంద్రం మరో 10 వేలను వెరసి రూ.20 వేలను ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందన్నారు.

జిఎస్‌పిఎస్, ఓఎన్జిసి సంస్థలు సముద్ర తీరంలో పైప్లైన్లు వేయడం మూలంగా చేపల వేట కోల్పోయిన మత్స్యకారులకు 2006 నుండి చేపల వేట నిషేధిత కాలానికి సంబంధించి నష్టపరిహారాలను చెల్లిం చడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను గాడిలో పెట్టి అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా అమలు చేయడానికి కేంద్రం సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో పాటు పడుతుం దన్నారు. ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చి ఆర్థిక సంపదను పెంచే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రానికి 950 కిలోమీటర్లు పొడవునా సముద్ర తీరం ఉందని, మత్స్యకారుల అభ్యున్నతికి వలలు పడవలు మత్స్య సంపద యోజన ద్వారా రాయితీలపై అందించడం తోపాటు తీరం పొడవునా జెట్టీలు, హర్బర్లు, లాండింగ్ సెంటర్లు నిర్మాణానికి ఇన్చార్జి మంత్రిగా తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. మత్స్యకారుల ప్రమాద భీమా యోజన 5 లక్షలు వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ముమ్మిడివరం పి.గన్నవరం, కొత్తపేట, మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాలలో ఆరో విడతలో 69 గ్రామాలకు చెందిన 23 వేల 450 మంది మత్స్యకారులకు నెలకు 11,500 చొప్పున 5 నెలల 15 రోజులకు గాను 148 కోట్ల 37 లక్షల 18,500 రూపాయలను ఓఎన్జిసి అందించిన నష్టపరిహారాన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు వర్చువల్ విధానంలో జమ చేశారు. గనులు భూగర్భ, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మత్స్య కారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రాయితీలతో అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగపరుచుకుని మత్స్యకారులు జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని పిలుపునిచ్చారు. నిత్యం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మత్స్యకారుల సంక్షేమానికై ఎంతో గానో తపిస్తున్నారని తెలిపారు. పాండిచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు దాట్ల సుబ్బరాజు ల కృషి మూలంగా 2006 నుండి మత్స్య కారులకు గ్యాస్ పైప్ లైన్లు ఏర్పాటు మూలంగా నష్టపోయిన చేపల వేట కాలానికి ఆయా కంపెనీల నుండిన ష్టపరిహారాలు అందించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, స్థానిక ఎంపీ జి.హరీష్ మాధుర్, ఎమ్మెల్యేలు అయితా బత్తుల ఆనందరావు, వేగుళ్ళ జోగేశ్వరరావు, చిన్నరాజప్ప, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మాజీ ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రహ్మణ్యం, చిక్కాల రామచంద్రరావు, ఆర్డీవోలు మల్లిబాబు, మాధవి, శ్రీకర్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఆర్పిఎఫ్ 151 బెటాలియన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్





**చింతూరు, మేజర్ న్యూస్ :** చత్తీస్గడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కోరగుట్ట ఇటీవల సిఆర్పిఎఫ్ 151 క్యాంపును ప్రారంభించారు. మావోయిస్టు ప్రభావితప్రాంతం అయిన కొరగుట్టలో సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని సీనియర్ అధికారులు కుంట డిఐజి సూరజ్ పాల్ వర్మ, 151 కమాండెంట్ రాజీవ్ కుమార్, 204 కొబ్రా బెటాలియన్ కమాండెంట్ సంతోష్ కుమార్, ఆదేశాల మేరకు బుధ, గురు, శుక్రవారం మూడు రోజులు సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహణలో భాగంగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ (యఫ్.ఓ.బి) ద్వారా, సిఆర్పియఫ్ సంయుక్తంగా ఒక స్ప్రింగ్ బోర్డ్‌గా పనిచేసి ప్రజలకు సేవలందించే కార్యక్రమంలో ఈ వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో వివిధ కొరగుట్టలోని గిరిజనులకు వచ్చే స్వల్ప కాలిక వచ్చే వ్యాధులు, దగ్గు, మలేరియా, కీళ్ల నొప్పులు, గాయాలు, జలుబు, జ్వరం, మలేరియా, టైఫాయిడ్, రక్తపోటు తదితర చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొరగుట్ట సమీపంలోని ప్రజలు పురుషులు, మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ క్యాంపులోనే ఆధార్ కార్డు లేని వారికి వెంటనే ఆధార్ కార్డులు జారీ చేసే ప్రక్రియ ప్రారంభించారు. భవిష్యత్తులో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అధికారులు సిబ్బంది, సమీప గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 68.6 కేజీల గంజాయి తరలిస్తున్న నలుగురు అరెస్ట్

**– వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ**



**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** జనవరి 1న కిర్లంపూడి మండలం టోల్ ప్లాజా వద్ద జరిగిన సంఘటనలో నలు గురుని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ ప్లాజ వద్ద జనవరి 1 న పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు వాహనాల తనిఖీల భాగంగా పోలీసులు వైజాగ్ నుంచి రాజమండ్రి వైపు వస్తున్న వాహనాన్ని కాపీ ప్రయత్నంలో కారు డ్రైవర్ అతివేగంగా నడపడంతో కారు ఆపుతున్న కానిస్టేబుల్ మీద నుంచి కారు వెళ్లడం జరిగింది. దీంతో కానిస్టేబుల్కి తీవ్ర గాయాలు అయ్యాయి. దీనిపై కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జగ్గంపేట సర్కిల్ ఆఫీసులో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన వివరాలను మీడియాకు వెల్లడించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణవారం టోల్ ప్లాజా వద్ద కిర్లంపూడి పోలీస్‌లు 12.30 ప్రాంతంలో వాహనాన్ని తనిఖీ చేసేందుకు ఆపేందుకు ప్రయత్నిం చగా వాహనాన్ని డ్రైవర్ ప్రతి వేగంగా వెళ్లిపోయాడని తెలిపారు. ఈ సంఘటనలో గాయాలు అయిన కానిస్టేబుల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. దీనిపై 5 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి 4 ముద్దాయిలు అదుపు లోకి తీసుకున్నామన్నరు. ఈ ముద్దయిలు ఉత్తర్‌ప్రదేశ్‌కి చెందిన తరుణ్ కుమార్, జాహిద్ , ముస్తాకీమ్, మొహమ్మద్‌లుగా గుర్తించామన్నారు. వారి వద్ద నుంచి 68.6 కేజీల గంజ్యాయి దొరికిందనీ తెలిపారు. నిందితులను మీడియా ముందు వెల్లడించి ముద్దాయిలను కోర్టుకి తరలించారు. హై వేలో స్పీడ్‌గా వెళ్తున్న వాహనాలను అదుపులోకి తీసుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు


## మాజీ ప్రధాని మన్మోహన్‌కు నివాళి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఒక్క నిమిషం మౌనం పాటించారు. నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమన్మోహన్ సింగ్ ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ మరియు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్‌లో కేంబ్రిడ్జ్ మరియు ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలలో సాధించిన అకడమిక్ వైవిధ్యం కారణంగా ఆయన స్ఫూర్తికి మూలం. 1970వ దశకంలో ఆయన ఇన్‌స్టిట్యూట్‌కు చైర్మన్‌గా ఉన్నప్పుడు, 1980లలో ప్లానింగ్ కమిషన్‌లో మెంబర్‌గా, ఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ డైరెక్టర్‌గా రెండుసార్లు ఆయనతో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు. అతను తరచుగా సలహా ఇచ్చేవాడు: "సమస్యలు లేదా వ్యక్తులతో వ్యవహరించేటప్పుడు మనం 'న్యాయంగా మరియు దృఢంగా' ఉండాలి." ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ చైర్మన్‌గా ఉన్నప్పుడు, పాలకమండలి, అకడమిక్ కమిటీ మరియు అడ్మినిస్ట్రేషన్ కమిటీ సభ్యులుగా దాని నిర్వహణలో ఫ్యాకల్టీ ఎక్కువగా పాల్గొనడం ద్వారా ఇన్‌స్టిట్యూట్‌ను ప్రజాస్వామ్యీకరించడానికి నియమాలు మరియు నిబంధనలలో పెద్ద మార్పులు జరిగాయి. 1990వ దశకం ప్రారంభంలో, అప్పటి ప్రధానమంత్రి పివి నరసింహారావుతో పాటు, ఆర్థిక మంత్రిగా, పెట్టుబడి మరియు వాణిజ్యాన్ని సరళీకృతం చేయడం ద్వారా ప్రపంచీకరణ మరియు నియంత్రణను తగ్గించడం ద్వారా దేశంలో ఆర్థిక సంస్కరణలకు రూపశిల్పిగా నిలిచారు. మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కాలం నుండి ఈ వ్యవస్థాగత మార్పులు అపూర్వమైనవి. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరించింది అని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు జనరల్ సెక్రటరీ మల్లిపూడి రాంబాబు, పిల్లిసచ్చా లక్ష్మి, చిన్ను, దవులూరి ధనకోటి, బండారు జి.ప్రకాష్, ఐఎన్‌టియుసి తాలూరు రాజు, బావి చెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మా కులం ఏమిటో మాకు చెప్పటం లేదు.. దయచేసి చెప్పండి

**– తాసిల్దార్‌కు వినతి పత్రం అందించిన బేడ (బుడ్గ) జంగం హక్కుల పోరాట సమితి**



**పెరవలి,మేజర్‌న్యూస్:** తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనవరి 3 వ తేదీ శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తాసిల్దార్ కార్యాలయం వద్దతాసిల్దార్ డి అచ్చుతకుమారి కు వినతి పత్రం అందించిన బేడ (బుడ్గ) జంగం హక్కుల పోరాట సమితి నాయకులు. ఈ సందర్భంగా పెరవలి తాసిల్దార్ తో మాట్లాడుతూ అందరిలాగా మేము పుట్టాం అని తెలంగాణ ప్రాంతంలో పుట్టి పెరిగిన మేము కొన్ని కారణాలవల్ల ఆంధ్ర ప్రాంతానికి వలస వచ్చామని గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే ఈ సమాజంలో పెరుగుతున్నాం అన్నారు. ఎన్నికల సమయాల్లో రాజకీయ నాయకులు మా ఓట్లు అడుగుతున్నారు కానీ మా కులం ఏంటో అడుగుతే మాకు చెప్పట్లేదు అని పెరవలి తాసిల్దార్‌డి అచ్యుతకుమారితో మొరపెట్టుకున్న బుడగజంగాలు. గతంలో తాము ఎస్సీ కులానికి చెందిన వారిగా ప్రభుత్వం గుర్తించిందని ఎస్సీ కుల ఉప వర్గీకరణ సీరియల్ నెంబర్ 9లో మా యొక్క కులము పొందుపరిచారని అయితే ప్రస్తుతం తమకు క్యాస్ట్ సర్టిఫికెట్లు లభించడం లేదని తాము ఏ కులము తెలియడం లేదని దయచేసి తమను ఎస్సీ కుల ఉప వర్గీకరణ నందు మా కులమును కూడా జాబితాలో చేర్చి న్యాయం చేయవలసిందిగా కోరారు.

# ఉద్యోగ భద్రతకై వాలంటీర్ల నిరసన దీక్షలు ప్రారంభం

**– టిడిపి మేనిఫెస్టో మేరకు 10వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఏపీ గ్రామ వార్డు వాలంటీర్ల సంఘం సిఐటియు అనుబంధం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జనవరి మూడు నాలుగు తేదీలలో నిరసన దీక్షలు చేయాలనే పిలుపుమేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో వాలంటీర్లు దీక్షలను సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ సావిత్రిభాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ నిరసన దీక్షలకు ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు మద్దతు తెలియజేసి మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఒక మాట, అధికారం పొందాక మరొక మాట మాట్లాడడం చంద్రబాబు నాయుడుకు అలవాటేనని విమర్శించారు. వాలంటీర్లను రెన్యువల్ చేయకుండా వైసిపి మోసం చేసిందని ఆరోపిస్తున్న తెలుగుదేశం నాయకులకు, లిక్కర్ టెండర్లు, ఇసక టెండర్లు ఇచ్చినట్లుగానే వాలంటీర్లను రెన్యువల్ చేస్తూ ఆదేశాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ఓటమికి అనేక కారణాలలో ఒకటైన అమరావతి రైతులు చేసిన ఐదేళ్ల పోరాట స్ఫూర్తితో పోరాడాలని వాలంటీర్లకు పిలుపునిచ్చారు. వాలంటీర్లలో 90% చదువుకున్న మహిళలే పనిచేస్తున్నారని, తక్షణం వాలంటీర్లు అందరినీ రెన్యూవల్ చేసి, 10వేలు వేతనం చెల్లించాలని, 6 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలను సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి నిమ్మరసం ఇచ్చి మొదటి రోజు విరమింప చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ వాలంటీర్ల పోరాటానికి మద్దతు తెలియజేసారు..చిట్టితల్లి, టి.ఆశ, వి.ప్రశాంతి, జె.రామయమ్మ, సిహెచ్.అప్పారావు, ఎస్.కే అయోష బేగం, కే.దుర్గా, ఆర్.సత్య సౌందర్య, ఆర్.వరలక్ష్మి, ఏ.ప్రకాష్, వి.శ్రీను తదితరులు దీక్షలలో పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న పరివర్తన స్థలములో ప్రధానోపాధ్యాయులు టీవీఎస్ రంగారావు ఇచ్చిన మాత సావిత్రిబాయి పూలే గారి ఆర్.పి.ఐ సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ అధ్యక్షతన ఆవిష్కరిం చడం జరిగింది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనసేన పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఐసిడిఎస్ సిడిపిఒ ఎం పూర్ణిమ పువ్వుల మాలలతో విగ్రహావిష్కరణ చేసినారు అనంతరం పూర్ణిమ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మహిళలపై ఎంతో వివక్షుతున్నటువంటి రోజులలో ఎంతో సాహసం చేసి భర్త సహకారంతో విద్యను ప్రారంభించి సనాతన ధర్మ సంకెళ్లు సేధించి భారతదేశ జనాభాలో సగ భాగం ఉన్న స్త్రీలకు విద్య అందేందుకు కృషిచేసి అసమానతకు గురవుతున్నటువంటి బడుగు బలహీనవర్గాల ప్రజలను తన పిల్లలకు భావించి పిల్లలను కనకుండా తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే గారని ఆమెను ఆదర్శంగా తీసుకుని ఈరోజు మహిళలందరూ ఉన్నత స్థాయిలో ఉన్నామని అన్నారు జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ వంటింటికి పరిమితమైనటువంటి మహిళలను సమాజంలో అభివృద్ధి చెందాలని విద్య వైపున మళ్లించి మహిళలందరినీ విద్య బాటలో పయనించేలా చేసినారు ఆమె ఎన్నో అవమానాలు ఎదుర్కొని దేశంలోనే మొదటి ఉపాధ్యాయులుగా ఖ్యాతి పొందినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి సూరిబాబు ఫిజియోథెరపీ డాక్టర్ శ్రీరామ్ వక్ఫ్బోర్డ్ మాజీ చైర్మన్ ఎస్ఏ గఫూర్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యూరు నాని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వియ్యపు అప్పలస్వామి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పంచికాట్ల రామకృష్ణ టి ఎన్ యు ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ కృష్ణమోహన్ వి ఎస్ ఎన్ మూర్తి సబ్బినిడి శ్రీనివాస్ సావిత్రిబాయి పూలే గారిని ఉద్దేశించి మాట్లాడినారు అనంతరం ఎంపీ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు ఇజ్జిన మల్లి ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే గాని లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును మహిళా ఉపాధ్యాయులకు అందజేసినారు వందమంది మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రుణాల మంజూరుకు నిర్ణయం



కాకినాడ, మేజర్ న్యూస్ : ఎంఎస్ఎంఈ, కౌలు రైతులు, పీఎంఈజీపీ, విశ్వకర్మ యోజన పథకాల అర్హులందరికీ బ్యాంకర్లు సకాలంలో రుణాల మంజూరు చేయాలని డీసీసీ, డీఎల్ఆర్సీ కమిటీ నిర్ణయించింది.

శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో డీసీసీ, డీఎల్ఆర్సీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, పరిశ్రమలు, జౌళి, మెప్మా ఇతర శాఖల అధికారులు, బ్యాంకర్లు హాజరయ్యారు. శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ గ్రామాల్లో సాంప్రదాయ కుల వృత్తిదారులు హస్త కళాకారులు తమ వ్యాపారాన్ని మరింత బలోపేతం చేసుకున్నందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని శసన మండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ అన్నారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 15 వేలు మంది స్టేజ్-2 శిక్షణ పూర్తిచేసుకున్నారని, మార్కెట్ లింకేజ్ సపోర్ట్, స్కిల్ ట్రైనింగ్, నిర్దిష్ట ట్రేడ్‌లలో నిమగ్నమైన చేతివృత్తుల వారికి డిజిటల్ లావాదేవీలు వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆమె అధికారులకు సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకు వారిగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. రైతులు రబీ సీజన్ లో అవసరమైన విత్తనాలు మందులు ఎరువులు కొనుగోలు నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బ్యాంకర్లు చొరవ చూపి రైతులకు, కౌలు రైతులకు రుణాల మంజూరు చేయలన్నారు. అదేవిధంగా జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలైన పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి పరిశ్రమపై ఆధారపడినవారికి కూడా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఆర్థిక సంవత్సరం 26,916 సంఘాలకు రుణాలుగా 17,29.46 కోట్ల అందించాల్సి ఉండగా ఇప్పటివరకు 11,558 సంఘాలకు 759.94 కోట్లు మాత్రమే లక్ష్యాన్ని సాధించారని మిగిలిన వాళ్లకు కూడా రుణాలు అందించాలని ఆయన సూచించారు. జిల్లాలోని టిడ్కో గృహాలకు సంబంధించిన రుణాలు గ్రౌండింగ్ చేయడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అన్నిటిని త్వరితగతిన గ్రౌండ్ పనులు పూర్తి చేయాలని డీఆర్వో బ్యాంకర్లకు సూచించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్పీసీఎల్ మ్యాపింగ్ ప్రక్రియపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సీహెచ్ఎస్వీ.ప్రసాద్, నాబార్డ్ ఏజీఎం వై.సోమునాయుడు, ఆర్బిఐఎల్డీవో పీ.పూర్ణిమా, యుబీఐ కన్వీనర్ కె.సాయిమనోహర్, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి, మెప్మా పీడీ బి.ప్రియంవద, డీసీసీబీ సీఈవో ఆర్.వీ.నరసింహరావు, జౌళి శాఖ ఏడీ కె.పెద్దిరాజు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**పెరవలి, మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు ఎంపీపీ ఎస్ నెంబర్ 3 స్కూలు నందు జనవరి మూడో తేదీ శుక్రవారం సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్, ఎస్ఎంసి చైర్మన్ ఎల్లమరియ,ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థి విద్యార్థినిలు భవిత సెంటర్ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కిశోరి బాలబాలికల అభివృద్ధి, రక్షణే ప్రభుత్వ ధ్యేయంగా ఐసిడిఎస్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో బాలల గ్రూపులు ఏర్పాటు చేసి బాలల చట్టాలు, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాల నిర్మూలన, కిశోరి బాలబాలికల అభివృద్ధి, రక్షణే ప్రభుత్వ ధ్యేయంగా జిల్లా ఐసిడిఎస్ పనిచేస్తుందని సిడిపివో జి ఉష అన్నారు. శుక్రవారం సామర్లకోట మండల పరిషత్ కార్యాలయంలో సిడిపిఓ జి ఉష ఆధ్వర్యంలో మండల పరిధిలోని పంచాయితీ సిబ్బందికి,మహిళా సంరక్షణ కార్యకర్తలకు, అంగన్వాడీలకు కిశోరి వికాసంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపివో ప్రవీణ, ఐసిపిఎస్ ప్రతినిధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బాలల పరిరక్షణ కోసం ఎంతగానో కృషి జరుగుతుందన్నారు. కిశోరి వికాసం ద్వారా గ్రామసాయిలో బాలలతో గ్రూపులు ఏర్పాటు చేసి బాలలు చట్టాల పరిరక్షణ అంశాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఇంకా న్యాయ సలహాదారు సంతోష కుమారి మాట్లాడుతూ బాలల పరిరక్షణ అంశాలపై వివరించారు. అనంతరం బాల్య వివాహల నిరోదానికి గానూ కమిటీల ఏర్పాటు, బాలల హక్కుల పరి రక్షణ కమిటీల ఏర్పాటు పై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. వై హిమావతి, డా. పరదేశీ లు పాల్గొని బాలల ఆరోగ్య అంశాలపై వివరించారు. కార్యక్ర మంలో మండల విద్యాశాఖాధికారులు వై శివ రామ కృష్ణయ్య పి పుల్లయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎన్ నిర్మలా కుమారి, వీరలక్ష్మి, ఎన్ ఉమాదేవి, ఏ మంగ, ఎండి సుల్తానా బీబీ, మండల పరిధిలోని విస్తరణాధికారులు, వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు,అంగన్వాడీ కార్యకర్తలు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం శనివారం మెనూలో మార్పులు



– ఎంఇఓ వి.ఆర్.కె.చౌదరి

పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం అందిస్తున్న పథకం మెనూలో ప్రభుత్వం మార్పులు చేసిందని, పెద్దాపురం ఎంఇఓ-2 వి.ఆర్.కె.చౌదరి తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతీ శనివారం అందిస్తున్న ఆకుకూరతో అన్నం, పప్పుచారు, స్వీట్ పొంగల్, రాగిజావ స్థానంలో అన్నం, సాంబార్, వెజిటబుల్ కూర అందించనున్నారని, స్వీట్ పొంగల్, రాగిజావ యదావిధిగా అందజేయడం జరుగుతుందని ఎంఇఓ వి.ఆర్.కె.చౌదరి తెలిపారు.

## ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలి



– కమిషనర్ సిహెచ్. నాగ నరసింహారావు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించినట్లయితే మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడుస్తుందని రీజనల్ డైరెక్టర్ కం అప్పిలేట్ కమిషనర్ సిహెచ్. నాగ నరసింహారావు అన్నారు.శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని లిటరరీ క్లబ్ లో కోనసీమ తూర్పుగోదావరి జిల్లాల పరిధిలోని ఆరు మున్సిపాలిటీల అడ్మినిస్ట్రేషన్ విభాగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ నరసింహారావు మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో సిబ్బంది పన్నుల వసూళ్లలో చురుకుగా పని చేయాలన్నారు. ప్రజలు కుళాయి పన్నులు, ఇంటి పన్నులు, ప్రాపర్టీ పన్నులు సకాలంలో చెల్లించినట్లయితే మునిసిపాలిటీ పరిధిలోని అన్ని అభివృద్ధి పనులను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి తదితర పనులకు వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు.సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్. మరియు కోనసీమ తూర్పుగోదావరి జిల్లాల మున్సిపాలిటీ కమిషనర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# జనవరి 5,6,7,8 తేదీలలో కాకినాడలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు

– యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో అన్ని కేడర్లను కలుపుతూ, సమైక్య ఆంధ్ర ఉండాలని 1974 ఆగస్టు 10న స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) స్వర్ణోత్సవ మహాసభలు కాకినాడ నగరంలో పిఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్నాయని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. కాకినాడ జిల్లా యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం ద్వారానే సమాజంలో సమానత్వ భావన ను అభివృద్ధి చేయగలమని తెలిపారు. యుటిఎఫ్ స్థాపించిన 50 సంవత్సరాలలో ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ వికాసం కోసం కృషి చేసిందని, ఎన్నో పోరాటాలను చేసి ఉపాధ్యాయుల సంక్షేమాన్ని పెంపొందించడానికి కృషి చేసిందని తెలిపారు. అప్రెంటిస్ విధానం రద్దు, నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, కౌన్సిలింగ్ విధానం అమలు, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కేలు, నెలవారి ప్రమోషన్లు, పిఆర్సిలు, డిఏలు సాధించుకోవడంలో యుటిఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. ఒకవైపు ప్రభుత్వ నిర్బంధం ఎదుర్కొంటూనే, నిరంతరం పోరాటం చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మి దాని కనుగుణంగా నికరంగా ఉపాధ్యాయుల పక్షాన, ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవడం పక్షాన యుటిఎఫ్ నిలబడిందన్నారు. కులం, మతం, భాషా, ప్రాంత, రంగు, లింగ వివక్షత లేని సమసమాజం స్థాపన లక్ష్యంగా యుటిఎఫ్ పనిచేస్తుందని తెలిపారు. అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, దాచూరి రామిరెడ్డి లాంటి ఎందరో త్యాగధనులు నిర్మించిన ఈ సంఘం, నేటికీ చెక్కు చెదరకుండా ఉండటానికి కారణం ప్రభుత్వ విద్యా రంగం చుట్టూ



సమాజాన్ని మిళితం చేయడమేనని తెలియజేశారు. మా ధర్మం గొప్పదంటే మా ధర్మం గొప్పదనే పేరుతో చర్చలు నడుస్తున్న కాలంలో ప్రస్తుతం ఏ ధర్మాన్ని పాటించాలో ఉపాధ్యాయులు తేల్చుకోవాలని తెలియజేశారు. 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన రాజ్యాంగ ధర్మాన్ని ఉపాధ్యాయులు పాటించాలని, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని విద్యార్థులకు నేర్పాలని తెలిపారు. అందుకని ఈ రాష్ట్ర మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం నినాదంగా ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలియజేశారు. గత ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసిందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కొత్త ప్రభుత్వం పాఠశాల విద్యారంగం ప్రభుత్వ బాధ్యత గా తీసుకోవాలని తెలిపారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జనవరి 5న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభమవుతాయని, వేలాదిగా ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి మోహన రావు, ఎన్. అరుణ కుమారి, ఎస్.కిషోర్ కుమార్, టి.అన్నారాం మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తవుతుందని, 12వ పిఆర్సి కమిషన్ ఇంతవరకు నియమించలేదని తెలిపారు. తక్షణం 12వ పిఆర్సి కమిషన్ చైర్మన్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు పనిభారం పెరిగిందని, ఈ పని భారాన్ని తగ్గించాలని, ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులు హాజరవుతారని, విద్యారంగం మీద వారి యొక్క అభిప్రాయాలు తెలియజేస్తారని తెలిపారు. సాంస్కృతిక సదస్సు, మహిళా సదస్సు, ఉద్యమ సదస్సుల్ని రెండు రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే గత మూడు సంవత్సరాలుగా యుటిఎఫ్ నడక మీద, అది చేసిన పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తులో ప్రభుత్వ విచారంగాన్ని కాపాడుకోవడం కోసం చేయవలసిన కర్తవ్యాలను ఉపాధ్యాయుల విద్యార్థుల హక్కుల్ని కాపాడడం కోసం చేయాల్సిన పోరాటాలను రూపొందించుకుంటామని తెలియజేశారు. ఈ విద్యా సదస్సులో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వివిధ శాఖల రాష్ట్ర మంత్రులు, జిల్లాలో శాసనసభ్యులు, విద్యారంగ శ్రేయోభిలాషులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలు విజయవంతంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవివి నాగేశ్వరరావు, టి.రవి చక్రవర్తి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.టీ.వీ. సుబ్బారావు, తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం.వి.సాయిరాం, జిల్లా కార్యదర్శులు సిహెచ్. సూరిబాబు, టి. సీతారాం, బి. నూకరాజు, వివి రమణ, ఎన్. గోవిందరాజులు, ఆర్. జయప్రకాష్, పి. రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఈ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సునీత అధ్యక్షత వహించి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి అన్నారు. 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా విశ్వసించారన్నా రు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసిన మహా మహిళని, సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణియని కొనియాడారు. ప్రతి విద్యార్థి సావిత్రిబాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకొని సమాజం కోసం పని చేయాలని కోరారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ కే.శ్రీలక్ష్మి. కమిటీ సభ్యులు కుమారి మేరీ రోజులైనా, సిహెచ్ పుష్ప. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రయాగ మూర్తి ప్రగడ అధ్యాపకులు వీరభద్రరావు సతీష్ అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పెరవలి మండల వ్యాప్తంగా సమత్వ సర్వే

- సమత్వ సర్వే ద్వారా గ్రామాలలో రోడ్లు ఇళ్ళ వివరాలు పొందుపరుస్తాం
- పెరవల్లి తాసిల్దార్ డి.అచ్యుతకుమారి



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండల వ్యాప్తంగా సమత్వ సర్వే మొదలుపెట్టామని ఈ సమత్వ సర్వేలో గ్రామాల సరిహద్దులు లోపల ఇళ్ళ, రోడ్ల వివరాలు పొందుపరుస్తామని పెరవలి మండల తాసిల్దార్ డి అచ్యుతకుమారి అన్నారు. జనవరి 4వ తేదీ శనివారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ పెరవలి మండల వ్యాప్తంగా జరుగుతున్న ఈ సర్వేలో హౌస్ హోల్డింగ్ మ్యాప్లతో పాటు గ్రామ కంటాల సర్వే చేస్తామని సర్వే అనంతరం యూనిక్ నెంబర్లు ఇస్తామని తద్వారా వాటికి యాజమాన్య హక్కులు వస్తాయని ఆమె అన్నారు. హౌస్ మ్యాపింగ్ కూడా చేస్తామని గ్రామాలలో ఉన్న చిన్న చిన్న తగాదాలు ఈ సర్వే ద్వారా పరిష్కారం అవుతాయి అన్నారు. ముఖ్యంగా భూ యాజమాన్య హక్కు దీని ప్రధాన ఉద్దేశం అని అన్నారు. పెరవలి మండలంలో కానూరు, కానూరు అగ్రహారం ఉసులుమర్రు, ముక్కామల, తీపర్రు కాపవరం, గ్రామాల్లో ఈ సమత్వ సర్వే మొదలు పెట్టామని అన్నారు. దీనిలో పూర్వార్జితాలు ఉంటే తగిన హక్కులు లభిస్తాయిని వ్యక్తిగత తగాదాలు తీరుతాయని ఆమె అన్నారు.

## ఇంజనీర్ల సంఘం డైరీ ఆవిష్కరణ

– పాల్గొన్న డిఇఇ, ఏఇఇ



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం నియోజకవర్గ సచివాలయ ఇంజనీర్ల సంఘం 2025 సంవత్సరం డైరీ పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.రామకృష్ణయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాస్‌ల చేతుల మీదుగా పి.ఆర్.డి.ఇ. కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం, సామర్లకోట, మండలాలకు చెందిన గ్రామ సచివాలయాల ఇంజనీరింగ్ సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్ బందారు మణికంఠ, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ-తిరుపతి వందే భారత్ ట్రైన్‌కు సామర్లకోటలో హాల్ట్ కల్పించాలి

– కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరిన కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** త్వరలో ప్రారంభం కానున్న విశాఖపట్నం–తిరుపతి నగరాల మధ్య నడిచే వందేభారత్ ట్రైన్‌కు సామర్లకోట జంక్షన్‌లో హాల్ట్ కల్పించాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతికి నిత్యం వేలాదిమంది భక్తులు రాకపోకలు సాగిస్తున్న దృశ్యా ప్రస్తుతం నడుస్తున్న రైళ్లకు అదనంగా అత్యాధునిక సౌకర్యాలతో విశాఖ తిరుపతి మధ్య వందేభారత్ ట్రైన్ నడపాలని కూటమి ఎంపీలు గతంలో కేంద్రంపై ఒత్తిడి తేవడంతో త్వరలోనే విశాఖ–తిరుపతికి మధ్య వందే భారత్ ట్రైన్ నడిపేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తుందని తెలిపారు. సామర్లకోట జంక్షన్‌లో వందే భారత్‌కు హాల్ట్ కల్పిస్తే కాకినాడ జిల్లా ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, ఈ మేరకు రైల్వేశాఖ మంత్రికి లేఖ రాయడం జరిగిందని, త్వరలోనే ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి హాల్ట్ కోసం విన్నవిస్తానని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు




అనపర్తి, మేజర్ న్యూస్ : శ్రీ శారద సంగీత కళా సమితి ఆధ్వర్యంలో 26వ శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా ఆరంభమయ్యాయి. స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన త్యాగరాజ ఆరాధనోత్సవాలు విజయవాడకు చెందిన కళారత్న విద్వాన్ మోదుమూడి సుధాకర్ "గాత్ర కచేరి"తో ప్రారంభమయ్యాయి. కార్యక్రమంల ప్రారంభానికి ముందు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన, పుష్ప సమర్పణ గావించారు. అర్తమూరు ఎస్.బి.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ అధినేత సత్తి బులిస్వామి రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అనపర్తి విజయ సాయి ట్రేడర్స్ అధినేత నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి(289 శ్రీను) ముఖ్యఅతిగా హాజరయ్యారు. విద్వాన్ పాలపర్తి నాగేశ్వరరావు వయోలిన్, విద్వాన్ కార్తికేయ ఆదినారాయణ శర్మ మృదంగ సహకారాన్ని అందించిన విద్వాన్ సుధాకర్ గాత్ర కచేరి ఆహుతులను అలరించింది. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అనపర్తి వివేకానంద సీడ్స్ అధినేత సత్తి జనార్దన రెడ్డి తన తల్లిదండ్రులు సత్తి సత్యనారాయణరెడ్డి, శ్రీమతి శేషయ్యమ్మల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ప్రసాదాన్ని వితరణ గావించారు. సమితి అధ్యక్షులు తమలంపూడి చిన ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, సభ్యులు నల్లమిల్లి వెంకట మునీశ్వర రెడ్డి, సత్తి రామారెడ్డి, పాలి ఆంజనేయులు, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, కొవ్వూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



రాజవొమ్మంగి,మేజర్ న్యూస్ : మండలంలోనిరాజవొమ్మంగి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు తొలి మహిళా సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహిం చారు. శుక్రవారంఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహిళా సహొాధ్యక్షురాలు కోడూరి లోవరాజు అధ్యక్షతన మహిళా కార్యదర్శి టీ వీ ఎల్ ప్రసన్న ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాజిల్లా కౌన్సిలర్ వెంకటలక్ష్మి తొలితమహిళలందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి.భారత తొలిమహిళా ఉపాధ్యాయురాలు తొలి మహిళ సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలేఅన్నారు. పుట్టినరోజున స్త్రీ అభ్యుదయానికి బాలికల విద్యకు శ్రీకారం చుట్టిన ధీరోదాత్రి మన సావిత్రిబాయి పూలే బాల్యవివాహాలకు మూఢనమ్మకాలకు సతీసహగమనములను రూపుమాపడానికి అవిరాళ్ల కృషి సలిపిన సంఘసంస్కర్త పిల్లల్ని కణాలనే కోరికను త్యాగం చేసి ప్రపంచమే ఇల్లుగా చేసుకుని అనాథల్ని తమ బిడ్డలుగా చూసుకున్న పవిత్రమూర్తి తమ జీవిత కాలంలో 54 పాఠశాల స్థాపించి అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన తొలి మహిళ ఉపాధ్యక్షురాలు సావిత్రిబాయి పూలే అని వ్యాఖ్యానించారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కారం రాంబాబు, మహిళా అధ్యక్షురాలు కోడూరు లోవరాజు, అధ్యక్షులు పీవీ సుబ్బారావు ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను, జిల్లా కార్యదర్శి ఎం రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి తీగల బొజ్జియ్య, చోడి రాధ మండల కార్యదర్శి సత్యబాబు, మిరియాల సత్యవతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవా సంస్కరణలను పొందిన మహొన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే



కొవ్వూరు, మేజర్ న్యూస్ : కులమత భేదాలకు అతీతంగా సమ సమాజాన్ని నిర్మించాలని సంకల్పంతో ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందన్న తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి అడుగులు వేస్తూ విద్యావేత్తగా మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవా సంస్కరణలను పొందిన మహొన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాటి కాలంలో మహిళలు ఇంటి వరకే పరిమితంగా ఉండేవారని సమాజంలో మహిళలు వంటింటికే పరిమితం కాకుండా విద్య అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత విద్యను అభ్యసించి మహిళలకు విద్యను అందిస్తూ అనేక పాఠశాలలను నిర్మించడం జరిగిందన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రపంచంలోనే ఎంతో కీర్తి ప్రతిష్టలు పొందిన సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు అంటామని కంటమణి రామకృష్ణ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు,కెవికె రంగారావు ఉపాధ్యాయినీలు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం అనేది కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే

- లక్ష్యాల సాధనలో సవాళ్ళు అధిగమించి ఉత్తమ ఫలితాలు సాధించాలి
- జిల్లా గర్వించేలా వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలి
- మీ ఉపాధ్యాయులు , తల్లితండ్రులు గర్వపడేలా మీ లక్ష్యాలను చేరుకోవాలి
- ఎస్సి, ఎస్టీ , బిసి సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకి పుస్తకాలు పంపిణి
- నూతన సంవత్సర వేళ అభినందనలు అందజేసిన కలెక్టరు పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేళ అభినందనలు అందజేసేందుకు వొచ్చిన వారు అందచేసిన పుస్తకాలను ఎస్సి, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకి 322 సెట్స్ అందజేయడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. నూతన సంవత్సర వేళ ఒక మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ వంతుగా సామాజిక బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టరు పేర్కొన్నారు. నూతన సంవత్సర వేళ శుభాకాంక్షలు తెలియ చేసేందుకు వొచ్చే వారూ బొకేలు ఇవ్వడం వల్ల, అవీ తాత్కాలిక ప్రయోజనం చేకూర్చేవిగా ఉండడం జరుగుతుందని తెలిపారు. అదే సమయంలో నిత్య కృత్యానికి భిన్నంగా సామాజిక బాధ్యత కలుగచేసే కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందనీ పేర్కొన్నారు. కొత్త సంవత్సరం అనేది కేవలం క్యాలెండర్‌ను మార్చడమే కాదు, అవకాశాలు, సవాళ్లు మరియు వృద్ధి మరియు శ్రేయస్సు యొక్క వాగ్దానాలతో నిండిన మన జీవితంలో ఒక తాజా అధ్యాయంకు ఈ రోజు నుంచి లక్ష్య సాధన దిశగా అడుగులు వేయడం కలెక్టరు వారి సందేశంలో పేర్కొన్నారు. నూతన సంవత్సర వేళ అభినందనలు అందజేసేందుకు వొచ్చిన వారు అందచేసిన పుస్తకాలను కలెక్టరు ప్రశాంతి వారి ఆదేశాల మేరకు ఎస్సి ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలలో పిల్లలకి 322 సెట్లు అందజేసినట్లు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ ఎస్ శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందేశాన్ని పిల్లలకి అందచేసి శుభాకాంక్షలు తెలియ చెప్పి, జిల్లా పాఠశాల విద్యాధికారి తరపున దిలీప్ పండ్లను అందజేయడం జరిగింది.

## తెలుగు భాష వికాసం ముసుగులో బడుగుల విద్యా భవిష్యత్‌ను నాశనం చేయవద్దు

– మాలసంఘాల జేఏసీ కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** తెలుగు భాష వికాసం ముసుగులో బడుగుల విద్యా భవిష్యత్ ను నాశనం చేయవద్దని మాలసంఘాల జేఏసీ కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ పేర్కొన్నారు. తెలుగు మహాసభల తీర్మానలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం రద్దు చేయాలని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ పేర్కొనడం కుల దురంకరానికి నిదర్శనం అని అన్నారు. ఆయన తెలుగుమీడియంలో చదివే సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యారా అని ప్రశ్నించారు. ఎన్.వి.రమణ పిల్లలు మనవాళ్ళు ప్రభుత్వం పాఠశాలలో తెలుగు మాంద్యంలో చదువుకున్నరా అని ప్రశ్నించారు. ప్రభుత్వం పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం కొరకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి విడుదల చేసిన జీవో 85సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉండగా మాజీ న్యాయమూర్తి ఈవిధంగా వ్యాఖ్యలు చేయడం సుప్రీం కోర్టును ప్రభావితం చేయడానికేనని పేర్కొన్నారు. ప్రభుత్వం పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం రద్దు చేస్తే పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్పొరేట్ స్కూల్స్‌లో ఇంగిష్ మీడియం రద్దు చేయాలనే దమ్ము ఎన్.వి.రమణకు వుందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా దుర్మార్గపు ఆలోచనలు మానుకొనకపోతే తగిన మూల్యం చెల్లించుకొనక తప్పదని రవిప్రకాష్ హెచ్చరించారు.స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో పోలుమటి అఖిల్, బొంతా లక్ష్మణ్, పురుషోత్తం చిన్న ,చెట్టేబత్తుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు సర్వే నివేదికలుపై విచారణ జరిపించాలి

– న్యాయవాది కె.కళ్యాణ్



**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** తప్పుడు సర్వే నివేదికలు సమర్పించిన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని న్యాయవాది కొండ్రు కళ్యాణ్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో రాష్ట్రవ్యాప్తంగా జరుగుచున్న సోషల్ ఆడిట్ మరియు ఎస్సీల కుల గణనలో భాగంగా సచివాలయాలలో ప్రచురించిన జాబితాలో తప్పులు తడకగా ఉన్నాయన్నారు.ఎస్సీల యొక్క ఉపకులాలు, సామాజిక, ఆర్థిక, విద్య లాంటి ముఖ్యమైన అంశాలలో అనేక తప్పులు ఉండడంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జాబితాలో మాలకు బదులుగా మాదిగ అని,మాదిగకు బదులుగా మాల అని,రెల్లికి బదులుగా మాల అని,మాలకు బదులుగా రెల్లి అని,అరవమాలని అనేక తప్పులు ఉన్నాయని తెలిపారు.అంతేకాకుండా అనేకమంది పేర్లు కనిపించకుండా పోయాయని న్యాయవాది కొండ్రు కళ్యాణ్ తెలియజేశారు.కొన్ని పేర్లు లేకుండా సమాచారం మాత్రమే ఉందని ఈ లిస్టును తప్పుగా సర్వే చేసి తప్పుడు సమాచారంతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు.జాబితాలోని తప్పులు సరిచేసి సమగ్రమైన ఖచ్చితమైన రిపోర్టు ప్రభుత్వానికి సమర్పించాల్సిందిగా తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. న్యాయవాది కళ్యాణ్ వెంట నెమ్మది సత్యనారాయణ,చిటుమూరి చినకొండ , దుత్తర్తి అచ్చిరాజు,మారే బాబ్జి తదితరులు ఉన్నారు.